
# భద్రతా వలయంలో కర్రిగుట్టలు

- భద్రతా వలయంలో కర్రిగుట్టలు
- నూతన బేస్ క్యాంపుల నిర్మాణం
- సులభతరం కానున్న సెర్చ్ ఆపరేషన్
- మావోయిస్టుల మనుగడ ప్రశ్నార్థకం..



3లో

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: చత్తీస్‌గఢ్ దండకారణ్యంలోని మావోయిస్టు ప్రభావిత జిల్లాలైన నారాయణపూర్ కాంకేర్ దంతెవాడ బీజాపూర్ సుకుమా జిల్లాలో గత నాలుగు దశాబ్దాలుగా ఎదురు లేని శక్తుగా ఏకచ్ఛత్రాధిపత్యంతో అక్కడి ప్రభుత్వంతో పాటు జనతర ప్రభుత్వం ఏర్పాటు సామాంతర పాలన సాగించిన మావోయిస్టులకు నేడు గడ్డు పరిస్థితులు ఎదురౌతున్నాయి. కేంద్ర చత్తీస్‌గఢ్ ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్ కగార్ తో మావోయిస్టుల నిర్మూలన చివరి అంఖానికి చేరిందని చెప్పవచ్చు గత రెండేళ్ల కాలంలో మావోయిస్టుల ఏరివేతకు ప్రణాళికా బద్ధంగా అడుగులు వేసింది.

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 26 నవంబర్ 2025 16 పేజీలు


# వడ్డీ రాకాసులు







2లో


- వ్యాపారుల పైసాచికత్వం
- అవసరానికి తప్పని అప్పు
- అవకాశంగా మలుచుకుంటున్న గద్దలు
- 5 నుండి 10 శాతం వడ్డీ
- అత్యవసరమైతే మరింత వడ్డీ
- చాప కింద నీరులా సాగుతున్న వడ్డీ వ్యాపారం

ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రజల అవసరాలే అవకాశాలుగా, పెట్టుబడిగా కొత్త తరహా అక్రమ వడ్డీ వ్యాపారాలు పుట్టుకొస్తున్నాయి.. కోవిడ్ కష్టాల కాలం దాటిన తరువాత ప్రజలకు వారి అవసరాలకు తగినంత సొమ్ము పొదుపు చేసుకోవాలనే ఆలోచన పెరిగిందనే చెప్పుకోవచ్చు.. అయితే కాయ కష్టం చేసుకుంటే తప్ప పూటగడవని పరిస్థితుల నుండి, కోట్లలో వ్యాపారం సాగించే వారి వరకు అప్పు అనేది చాలా సాధారణంగా జరిగే వ్యవహారమే.. అయితే అవసరాన్ని,అసహాయతను ఆసరాగా చేసుకొని డబ్బు సంపాదన పెంచుకోవాలనే దుర్మార్గపు ఆలోచనలతో చాప కింద నీరులా అక్రమ వడ్డీ వ్యాపారం నగరం మొత్తం వ్యాపిస్తుంది.

కరీంనగర్ కార్పొరేషన్,ప్రభాతవార్త

## ఓట్ల పండుగ..!

దావతులతో హోరెత్తనున్న ఎన్నికలు..
కుల సంఘాలతో కూటములు..
తగ్గేదేలే అంటున్న మాజీ నాయకులు..



2లో

# సందడి షురూ

బీర్ పూర్ ప్రభాత వార్త : జగిత్యాల జిల్లాలో ఓట్ల పండుగ మొదలైంది. తెలంగాణ వ్యాప్తంగా ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన వెంటనే పల్లెల్లో పండుగ వాతావరణం కొట్టిచ్చినట్టు కనిపిస్తుంది.


మేము సైతం అంటున్న యువ నాయకులు..
జనరల్ స్థానాల్లో తీవ్ర పోటీ..
ఎంత ఖర్చైనా సర్పంచ్‌గా గెలిచి తీరాల్సిందే..
కొత్త రాజకీయ నాయకుల మనోభావాలు..

జనరల్ రిజర్వుడు స్థానాల్లో తీవ్ర ఉత్కంఠ పోటీ ఆ గ్రామాల్లో కనిపిస్తుంది. గ్రామాల్లో రిజర్వేషన్లు మారినప్పటికీ మాజీ నాయకులు మాజీ సర్పంచులు కూడా మేము సైతం మళ్లీ పోటీలో అంటున్నారు. ఎటోచ్చి పల్లెలకు ఎన్నికల పండుగతో హుషారు వచ్చింది. ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే పండుగ అన్ని పండుగలకు భిన్నంగా వచ్చే పండుగ ఈసారి ఏడు సంవత్సరాల తర్వాత వచ్చింది ఇక తగ్గేదే అంటున్నా ఓటర్లు ఖర్చుకు వెనకాడమంటున్న నాయకులు ఎలాగైనా సర్పంచ్‌గా గెలిచి తీరాలనే పట్టుదలతో ఎంత ఖర్చుకైనా వెనకాడని నాయకులతో పల్లెల్లో ఓట్ల పండుగ హోరెత్తుతుంది.

## మోగిన స్థానిక ఎన్నికల నగారా

అమల్లోకి వచ్చిన కోడ్..
రెండు గ్రామాలు మినహా..

కరీంనగర్,ప్రభాతవార్త: స్థానిక సంస్థల ఎన్నికలకు లైన్ క్లియర్ అయ్యింది. రాష్ట్రవ్యాప్తంగా 3 విడతల్లో సర్పంచ్ ఎన్నికలు జరుగుతాయని రాష్ట్ర ఎన్నికల సంఘం మంగళవారం ప్రకటన విడుదల చేసింది. డిసెంబర్ నెలలో 11,14,17 తేదీలలో ఎన్నికలు జరగనున్నాయి.అదే రోజు సాయంత్రం ఎన్నికల ఫలితాలు ఎన్నికల అధికారులు వెల్లడించనున్నారు. కరీంనగర్ జిల్లాలో 316 గ్రామపంచాయతీల్లో 2946 వార్డు సభ్యుల ఎన్నికలు జరగనున్నాయి.



## రుణాలలో అవకతవకలు

పక్కదారి పడుతున్న మహిళ సంఘాల రుణాలు
యూనిట్ ఏర్పాటు చేయకున్న రుణాలు పొందుతున్న వైనం.. రుణాలు మంజూరైన కాలేదని డబ్బులు వాడుకుంటున్న వివోలు.. రుణం మంజూరైనదని సభ్యురాలు వద్ద 2000 వసూలు..
కొన్ని నెలల నుండి జరుగుతున్న తతంగం..
అధికారులకు తెలిసినా పట్టించుకోని వైనం





2లో

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళల, మహిళా సంఘాల అభివృద్ధి కొరకై రుణాలు అందజేస్తుండగా కొందరు ఇదే అవకాశంగా తీసుకొని మహిళా సంఘాల సభ్యులను మోసం చేస్తూ అందిన కాడికి డబ్బులు దోచుకున్న సంబంధిత అధికారులకు తెలిసిన చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. కాగా జగిత్యాల జిల్లాలో జగిత్యాల కోరుట్ల మెట్పల్లి ధర్మపురి రాయికల్ ఐదు మున్సిపాలిటీలు ఉండగా 20 మండలాలు ఉన్నాయి.

# వడ్డీ రా"కాసులు"

**వ్యాపారుల పైసాచికత్వం**

**అవసరానికి తప్పని అప్పు**

**అవకాశంగా మలుచుకుంటున్న గద్దలు**

**5 నుండి 10 శాతం వడ్డీ**

**అత్యవసరమైతే మరింత వడ్డీ**

**చాప కింద నీరులా సాగుతున్న వడ్డీ వ్యాపారం**

**కరీంనగర్ కార్పొరేషన్,ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రజల అవసరాలే అవకాశాలుగా, పెట్టుబడిగా కొత్త తరహా అక్రమ వడ్డీ వ్యాపారాలు పుట్టుకొస్తున్నాయి.. కోవిడ్ కష్టాల కాలం దాటిన తరువాత ప్రజలకు వారి అవసరాలకు తగినంత సొమ్ము పొదుపు చేసుకోవాలనే ఆలోచన పెరిగిందనే చెప్పుకోవచ్చు.. అయితే కాయ కష్టం చేసుకుంటే తప్ప పూటగడవని పరిస్థితుల నుండి, కోట్లల్లో వ్యాపారం సాగించే వారి వరకు అప్పు అనేది చాలా సాధారణంగా జరిగే వ్యవహారమే.. అయితే అవసరాన్ని,అసహాయతను ఆసరాగా చేసుకొని డబ్బు సంపాదన పెంచుకోవాలనే దుర్మార్గపు ఆలోచనలతో చాప కింద నీరులా అక్రమ వడ్డీ వ్యాపారం నగరం మొత్తం వ్యాపిస్తుంది.

**అవసరానికి తప్పని అప్పు:**

ఎలాంటి జీవన ప్రమాణాలు పాటిస్తున్నా సరే దాదాపు ప్రతీ ఒక్కరు ఏదో ఒక చోట ఎప్పుడో అప్పుడు అప్పు తీసుకోవడం అనేది సాధారణంగా కొనసాగుతుంది... అయితే ఈ అవసరం అనేది ఎలా ఉంది అనే విషయం కూపీ లాగితే కొందరు గద్దల వంటి వ్యక్తులు తాము ఇచ్చే నగదు బదులు వారి విలువైన ఆస్తులను కుదువ బెట్టుకుంటూ అడ్డగోలుగా నిబంధనలు పాటించకుండా వడ్డీలు వసూలు చేస్తూ రాక్షసానందం పొందుతున్నారు అనే ఆరోపణలు ఉన్నాయి.

**నూటికి 5 నుండి 10 శాతం వడ్డీ:**

ప్రస్తుతం వడ్డీ అనేది సాధారణంగానే నూటికి 5 రూపాయలు లేనిది అప్పు పుట్టని పరిస్థితులు ప్రస్తుతం కనబడుతున్నాయి.అవసరం కాస్తా అత్యవసరమైతే నూటికి 10 నుండి 20 రూపాయలు కూడా వసూలు చేసిన సందర్భాలు నగరంలోని దాదాపు ప్రతీ వీధిలో కనిపిస్తున్నాయి.... కొందరు అవసరం నిమిత్తం రోజుల వ్యవధిలో చెల్లింపులకు తీసుకునే చేబదులు నగదుకు రోజుకు లక్షకు 2వేలు కట్టాలి అని మరి వసూలు చేస్తున్న ఘటనలు ఇప్పుడిప్పుడే బయటపడుతున్నాయి...



చాప కింద నీరులా వడ్డీ వ్యాపారం:

వడ్డీ దందా అనేది గల్లీలో మొదలై, కొంతమంది పైస్థాయి వ్యక్తుల కోసం నగరంలోని పేరున్న హోటళ్లలో కూర్చొని మాట్లాడుకునే స్థాయి వరకూ వచ్చాయనే విమర్శలు లేకపోలేదు. డబ్బులు వడ్డీలకు ఇచ్చే వ్యక్తి తమ దగ్గరకు వ్యక్తులను తీసుకువచ్చే వారి వారి స్థాయిని బట్టి డబ్బులు పంచుతూ,అవసర నిమిత్తం డబ్బు అప్పు తీసుకునే వారికి రక్త కన్నీరు మిగులుస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చాలా సందర్భాల్లో అప్పు కింద కుదువ పెట్టుకున్న భూమి,నగలు, వాహనాలు ఇతర విలువైన వస్తువులు దాదాపు తిరిగి వచ్చే దాఖలాలు తక్కువే ఉన్నట్లు సమాచారం..ఇటీవల కాలంలో పెద్ద మొత్తంలో చక్రవడ్డీ, బారువడ్డీ, గిరి వడ్డీఅని అడ్డగోలుగా వసూళ్లకు పాల్పడుతూ పీల్చి పిప్పి చేస్తున్న వడ్డీ వ్యాపారులను కట్టడి చేయాలని బాధితులు కోరుతున్నారు.

**వ్యాపారుల పైసాచికత్వం:**

వ్యాపార లావాదేవీల్లో అత్యవసర పరిస్థితులను పసిగట్టి అడ్డగోలుగా వడ్డీ వ్యాపారం చేస్తున్న వ్యాపారులు అనతి కాలంలోనే కోట్లకు పడగలెత్తుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. డబ్బు అవసరానికి అప్పుగా తీసుకునే ప్రజల ముక్కు పిండి మరి అక్రమ వడ్డీ వ్యాపారం చేస్తున్న వారిని గుర్తించి వ్యాపారానికి ముకుతాడు వేయాల్సిన అవసరం ఉందని బాధితులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అన్యాయం జరిగితే పోలీసులకు చెప్పచ్చు కదా అని కొందరు బాధితులను వార్త అడుగగా తమ పేరు బయటపెట్టవద్దు అనే షరతు మీద వారు చెప్పిన విషయాలు వింటే ఒళ్ళు గగుర్పొడుస్తుందనే చెప్పుకోవచ్చు.తాము ఒక్కసారి పోలీస్ స్టేషన్ కి వెళితే, మరొకసారి అప్పు పుట్టదని,అందుకే మిత్తి ఎక్కువైనా కొన్ని సందర్భాల్లో అన్యాయం జరిగినా సరే తప్పని పరిస్థితుల్లో మళ్ళీ ప్రైవేటు ఫైనాన్స్ తీసుకోవాల్సి వస్తుందని చెపుతూ కన్నీటిపర్యంతం అవుతున్నారు. అమాయకులను,అవసరాలను అడ్డగోలు సంపాదనకు అవకాశంగా మలుచుకుంటున్న వారిని పోలీసులు గుర్తించి చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు...

# రుణాలలో అవకతవకలు

మొదటిపేజీ తరువాయి

కాగా జగిత్యాల జిల్లాలో సుమారు 15064 మహిళా సంఘాలు ఉన్నాయి. ఇందులో ఈ మహిళా సంఘాలకు రుణాలు అందజేయడంతో పాటు ఇష్టం ఉన్నవారికి యూనిట్లు మంజూరు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని లక్షలలో డబ్బులు మంజూరు చేస్తున్నారు. ప్రభుత్వం అందించే రుణాల ప్రయోజ నాల కోసం వినియోగించకుండా కొంతమంది వివోలు వ్యక్తిగత అవసరాల కోసం ఉపయోగించుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రుణాలపై లబ్ధిదారులకు సరైన అవగాహన లేకపోవడంతో గ్రామాల్లో వివోలు తమ ఇష్టానుసారంగా వ్యవహరించి రుణాలను దారి మళ్లిస్తూ అధిక వడ్డీ కి వ్యాపారులకు అప్పుగా ఇవ్వడం, లేదా సంఘ సభ్యులకే డబ్బులు అప్పుగా ఇచ్చి ఎక్కువ మొత్తంలో వడ్డీలు వసూలు చేస్తున్నట్లు సమాచా రం. అధికారుల పర్యవేక్షణ లోపించడంతో రుణాలు వడ్డీ వ్యాపారంగా మారుతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇచ్చే రుణాలను వివోలు తమకు తాముగా వడ్డీ వ్యాపా రానికి వాడుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి రుణాలు లబ్దిదా రులకు చేరకుండా నిబంధనలు పాటించకుండా ఇతర ప్రైవేట్ వ్యక్తులకు అప్పులుగా ఇస్తూ అధిక మొత్తంలో వసూలు చేస్తున్నట్లు సంఘ సభ్యులు ఆరోపిస్తున్నారు. కొన్ని ప్రాంతాలలో మహిళా సంఘ సభ్యులు వారికి అవసరమైన యూనిట్లు మంజూరు కొరకై దరఖాస్తులు చేసుకోగా యూని ట్ ఏర్పాటు చేయనప్పటికీ డబ్బులు మంజూరు చేసినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. అలాగే సంఘ సభ్యులు రుణాల కై దరఖాస్తు చేసుకో గా అరుణాలు మంజూరైనప్పటికీ ఇంకా రుణాలు మంజూరూ రాలేదని వివోలు సొంతానికి వాడుకోనడం మరికొందరు వివోలు డబ్బులు మంజూరైనప్పటికీ రాలేదంటూ ఇతర ప్రాంతాల నుండి డబ్బులు తెచ్చామని మహిళా సంఘాలకు రెండు నుండి మూడు కొత్తలతో వడ్డీకి డబ్బులు ఇచ్చి 15 రోజుల నెల రోజుల తర్వాత మీ డబ్బులు మంజూర య్యాయని మూడు కొత్తల ఇంట్రెస్ట్ పట్టుకొని మిగతా డబ్బులు సంఘ సభ్యులకు అందజేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు .అంతేకాకుండా రుణాలు మంజూరు అయితే ఒక సభ్యురాలు వద్ద 2000 రూపాయలు వివో లు వసూలు చేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు కొంతమంది సంఘాల ఆర్గనైజర్లు నిధులను స్వప్రయోజనాల కోసం వాడుకుంటు న్నారని విమర్శలు వస్తున్నాయి క్షేత్రస్థాయిలో అధికారులు సరిగా పర్యవే క్షించకపోవడం వల్ల ఈ దుర్వినియోగం జరుగుతోంది కొన్ని నెలలుగా ఈ వ్యవహారం సాగుతున్న అధికారులకు తెలియలేదంటే వారి నిఘా పర్యవేక్షణ లోపాల లేక వారితోనే పాలుపంచు కొంటున్నారని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు, ప్రభుత్వం మహిళా సంఘాలు మహిళ లు వారి కుటుంబాల అభివృద్ధికై కోట్ల లో నిధులు మంజూరు చేస్తున్నా రని ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాల్సి న బాధ్యత సంబంధిత అధికారులపై ఎంతైనాఉ ఉన్నదని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పట ికైనా సంబంధిత అధికారులు స్పందించి మహిళా సంఘాల మహిళలను మోసం చేయకుండా ప్రభుత్వం అందించే రుణాలను సాఫీగా మహిళా సంఘాల సభ్యులకు అందే విధంగా చూడడంతో పాటు ఇలాంటి అవకత వకలు జరగకుండా మహిళా సభ్యులను డబ్బుల విషయంలో మోసాలు చేయకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉన్నదని మహిళా సంఘాల సభ్యులు కోరుతున్నారు. అంతేకాకుండా రుణాల మంజూరు పై సమగ్ర విచారణ జరపాలని జిల్లాలోని పలు సంఘల మహిళ సభ్యులు కోరుతున్నారు.

# ఓట్ల పండుగ..!

మొదటిపేజీ తరువాయి

ఎన్నాళ్లో వేచిన పండుగ రానే వచ్చింది. ఇక బరిలో నిలవడమే గెలవడమే అంటున్న తాజా మాజీలు నూతన నాయకులు యువతరం.

**కుల సంఘాలతో కూటములు**

ఎన్నాళ్ళు ఎదురుచూసిన ఎలక్షన్ల పండుగ రానే వచ్చింది నోటిఫికేషన్ విడుదల అయిన మొదటి రోజునే నాయకులు కుల సంఘాల పెద్దలతో కూటములకు ప్రయత్నాలు మొదలు పెట్టేశారు. మద్దతుగా నిలిస్తే గెలిచాక ఎన్నో పనులు చేసి పెడతామంటూ చెబుతున్నారు. యువత ను విందులు వినోదాలలో ముంచెత్తడానికి సిద్ధమైనారు. నాయకుల గెలుపోటములలో కుల సంఘాలు యువత ముఖ్యపాత్ర పోషించే అవకాశం ఉంది. అందుకే యువతను మంచిగా చేసుకున్న పనిలో నాయకులు సిద్ధమైనారు. అన్ని గ్రామాలలో కుల సంఘాల నాయకులు తీర్మానాలతో ముకుమ్మడిగా ఎవరి వైపు మద్దతుగా నిలిస్తే వారి వైపే విజయం నిలుస్తుందని లెక్కలు వేస్తున్నారు. కొన్ని గ్రామాలలో మేజర్ గ్రామపంచాయతీలలో ఒకటి రెండు కుల సంఘాలు కలిస్తే వారు మద్దతు ఇచ్చిన అభ్యర్థి సర్పంచిగా ఎన్నికయ్యే అవకాశం ఎక్కువగా ఉంది. అందుకే కుల సంఘాల మద్దతు ఎలాగైనా కూడగట్టాలని చెప్పి బరిలో నిలబడే అభ్యర్థులు ప్రణాళికలు రచిస్తున్నారు.

**మేము సైతం అంటున్న యువ నాయకులు**

ఈసారి ఎలక్షన్ల గత ఎలక్షన్లకు భిన్నంగా సాగే అవకాశం ఉన్నది అన్ని గ్రామాలలో యువ నాయకులు బరిలో నిలబడటానికి సిద్ధమైనారు మేము సైతం బరిలో ఉంటామంటూ ఖర్చు పెట్టకుండా గెలిచి చూపిస్తాం అంటున్నా యువత. గెలుపోటములు వెనుక ముందైతే పోటీలో నిలబడదాం. గెలిస్తే చరిత్ర ఓడితే అనుభవం ఎలాగైనా గ్రామలలో మార్పు తీసుకు రావాల్సిందే నమ్మించి మోసం చేసే నాయకులకు బుద్ధి చెప్పాల్సిందే నూతన ఉత్తేజంతో ప్రజలలో జ్ఞానోదయం కలిగించాలని ప్రయత్నం చేస్తున్న యువ నాయకుల కల ఫలిస్తుందా నాయకులుగా గెలుస్తారా లీడర్లుగా నిలబడతారా లేదా రాజకీయాలలో తలపండిన నాయకుల ముందు తలవంచుతారా అనేది ఎన్నికల వరకు ఎదురు చూడాల్సిందే. ఏది ఏమైనా యువతరం ఈసారి రాజకీయాల్లోకి రావాలని యువతరాన్ని ఎన్నుకోవాలని అన్ని గ్రామాలలో ప్రజల మనోభావాలుగా ప్రచారం జరుగుతుంది.

**ఎంత ఖర్చు చేసైనా సర్పంచ్ గా గెలిచి తీరాల్సిందే**

గ్రామాలలో ఎన్నికల పండుగతో పోటీలో నిలబడే నాయకులు రాజకీయాల ను వదలలేని తాజా మాజీలు ఎలాగైనా మళ్లీ గెలవాలని గెలిచి తీరాలని గెలవడానికి ఎంత ఖర్చు కైనా వెనకాడబోమని తమ కార్యకర్తలతో ముచ్చటిస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది. ఇంతటి పోటీలో ఈసారి ఎన్నికలలో భారీ స్థాయిలో ఎన్నికల ఖర్చు ఉండే అవకాశం ఉందని నాయకులు ప్రజలు అంచనా వేస్తున్నారు. గతంలో ఒక్కో గ్రామంలో 10 లక్షల వరకు ఖర్చు చేస్తే ఈసారి అంతకు రెట్టింపు ఖర్చు చేయాల్సి వస్తుందని నాయకులు అంచనా వేసి అంత ఖర్చుకు కూడా సిద్ధంగా ఉన్నామని కార్యకర్తలకు తెలుపుతు న్నారు. ఏది ఏమైనా ఎంత ఖర్చు అయినా ఎన్నికలలో వెనకడుగు వేసేది లేదని ఏడు సంవత్సరాల తర్వాత వచ్చిన సర్పంచ్ ఎన్నికలలో గెలిచి సర్పంచ్ సీటు కైవసం చేసుకోవాలని ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు.

**డబ్బు గెలుస్తుందా, మంచి గెలుస్తుందా అనుభవం గెలుస్తుందా**

మండలంలోని అన్ని గ్రామాలలో ఈ ఎన్నికలలో డబ్బు మద్యం ఏరులై పారే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఎంత ఖర్చు కైనా వెనకాడని నాయకులు ఎంత మద్యమైనా ఏరులైన పారించాలని మద్యంతో ఓటర్లను ఆకట్టుకోవాలని లేకుంటే డబ్బుతోనైనా ఓట్లు కొనయాలని, బహుమతులు ఇచ్చి అయినా తమ వైపు తిప్పుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారు. కుల సంఘాలకు హామీలతో ఎంత డబ్బు అయినా ఖర్చు చేయడానికి వెనుకాడబోమని నాయకుల మనోభావంగా తెలుస్తోంది. మరోవైపు గ్రామాలలో కొందరు యువ నాయకులు తమ చేసిన మంచి పనులే తమను గెలిపిస్తాయని ఎలాంటి డబ్బు ఖర్చు చేయకుండా మద్యం పంపిణీ చేయకుండా పోటీలో ఉంటామని తెలుపుతున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు కోరుకున్న కోరికలను తీర్చి గ్రామాలకు వెలకట్టలేని మంచి చేసిన యువ నాయకులు బరిలో నిలబడాలని ప్రజల ఆకాంక్షగా తెలుపుతున్నారు. రాజకీయ అనుభవం గెలుస్తుదా.. గ్రామాలలో సొంత డబ్బుతో ఖర్చు చేసిన మంచితనం గెలుస్తదా లేక మోసకారి హామీలతో గెలిచి మళ్లీ మోసం చేయడానికి వచ్చే నాయకులు గెలుస్తారా ఎవరు గెలుస్తారు అని యువత గ్రామాలలో చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా గ్రామానికి మంచి చేసే మంచి యువ నాయకులు పోటీలో నిలబడి గ్రామాల రూపురేఖలు మార్చాలని గ్రామ ప్రజల ఆకాంక్షగా కనిపిస్తుంది. నూతన రాజకీయ నాయకుల రంగ ప్రవేశం...ఎన్నో రోజుల నుండి ఎదురుచూసిన ఎన్నికలు రానే వచ్చాయి. ఇదే అదనుగా రాజకీయం అంటే ఇష్టం ఉన్న నూతన రాజకీయ నాయకులు గతంలో వార్డు మెంబర్ ఉపసర్పంచ్ ఎంపీటీసీగా పోటీ చేసిన నాయకులు రాజకీయ రంగప్రవేశం చేయాలనుకునే యువకులు నూతనంగా సర్పంచ్ బరిలో నిలబడి సత్తా చాటాలనుకుంటున్నారు. ఏది ఏమైనా ఎన్నికలకు సై నువ్వా నేనా గెలిచేది సై అంటూ హంగామా చేస్తున్నారు నాయకులు.

# మోగిన స్థానిక ఎన్నికల నగారా

**అమల్లోకి వచ్చిన కోడ్ రెండు గ్రామాలు మినహా....**

వాటిలో తొలివిడతలో కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, చొప్పదండి, రామడుగు, గంగాధర మండలాల పరిధిలో ఎన్నికలు జరుగనున్నాయి.రెండో విడతలో మానకొండూరు, తిమ్మాపూర్, చిగురుమామిడి, గన్నేరువరం, శంకరపట్నం అదేవిదంగా మూడో విడతలో హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, సైదాపూర్ మండలాల పరిధిలో ఎన్నికలు జరుగను న్నాయి. ఎన్నికల నిర్వహణ కోసం 2946 పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా అధికారులు ప్రకటించారు. కోర్టు ఆదేశాల మేరకు జిల్లాలోని వి.సైదాపూర్ మండలంలోని 2 గ్రామపంచాయతీలకు ప్రస్తుతం ఎన్నికలు నిర్వహించడం లేదని అధికారులు ప్రకటించారు.జగిత్యాల జిల్లాలో 20 మండలాల్లో ఉన్న 385 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించను న్నారు. అందులో మొత్తం 3536 వార్డులు ఉన్నాయి..అదేవిధంగా పెద్దపల్లి జిల్లాలో 13 మండలాల్లో ఉన్న 263 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. అందులో మొత్తం 2432 వార్డులు ఉన్నాయి.ఇక రాజన్న సిరిసిల్ల జిల్లాలో 12 మండలాలకు సంబంధించిన 260 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు...అందులో మొత్తం 2268 వార్డులు ఉన్నట్లు అధికారులు ప్రకటించారు.. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న 1224 గ్రామ పంచాయతీల్లో మూడు విడతల్లో ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నారు...

# భద్రతా వలయంలో కర్రి గుట్టలు

**-నూతన బేస్ క్యాంపుల నిర్మాణం**

**-సులభతరం కానున్న సెర్చ్ ఆపరేషన్**

**-మావోయిస్టుల మనుగడ ప్రశ్నార్థకం**

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

చత్తీస్‌గఢ్ దండకారణ్యంలోని మావోయిస్టు ప్రభావిత జిల్లాలైన నారాయణపూర్ కాంకేర్ దంతెవాడ బీజాపూర్ సుకుమా జిల్లలో గత నాలుగు దశాబ్దాలుగా ఎదురులేని శక్తుగా ఏకచక్రాదిపత్యంతో అక్కడి ప్రభుత్వంతో పాటు జనతర ప్రభుత్వం ఏర్పాటు సామాంతర పాలన సాగించిన మావోయిస్టులకు నేడు గడ్డు పరిస్థితులు ఎదురౌతున్నాయి. కేంద్ర చత్తీస్‌గఢ్ ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్ కగార్ తో మావోయిస్టుల నిర్మూలన చివరి అంఖానికి చేరిందని చెప్పవచ్చు గత రెండేళ్ల కాలంలో మావోయిస్టుల ఏరివేతకు ప్రణాళికా బద్దంగా అడుగులు వేసింది. నక్సల్స్ ప్రభావిత జిల్లాలలో ప్రతి మూడు కిలోమీటర్ల కు ఫార్వడింగ్ ఆపరేషన్ బేస్ (ఎఫ్ ఓ బి)లను ఏర్పాటు చేసారు. ఆయా క్యాంపుల ద్వారా నిత్యం సెర్చ్ ఆపరేషన్ చేపట్టింది. మరోవైపు మావోయిస్టు ప్రభావిత ప్రాంతలైన అబూజ్ మఢ్ నేషనల్ పార్క్ అటవి ప్రాంతంలో వరుస సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. మరోవైపు తెలంగాణా సరిహద్దు ప్రాంతాలలో బేస్ ల ఏర్పాటు చేసి మావోయిస్టులపై ముప్పేట దాడిచేసారు. ఈ క్రమంలో వరుస ఎన్ కౌంటర్లు జరిగి అనేక మంది మావోయిస్టు కేంద్రకమిటి సభ్యులు అగ్రనేతలు మృతిచెందారు. ఉద్యమాన్ని నడిపించే ముఖ్యనేత నంబాల వంటి నాయకులు మృతిచెందారు. ఇక ఒకే ఒక్క షెల్టర్ జోన్ గా ఉన్న కర్రిగుట్టల్లో మావోయిస్టు నేతలు కేడర్ తలదాచుకోవాల్సిన పరిస్దితులు ఉత్ఫన్న అవ్వడంతో ఆపరేషన్ కర్రిగుట్టలు చేపట్టారు.

## ఆపరేషన్ కర్రిగుట్టలు

మావోయిస్టులే లక్షంగా చేసుకోని కేంద్ర బలగాలు రంగంలోకి దిగాయి. కర్రిగుట్టలను టార్గట్ చేసి సిఆర్ పిఎఫ్ కోబ్రా డిఆర్జీ ఎస్టీఎఫ్ బలగాలు సూమారు మూడు రెండునెలలపాటు 10 వేల మంది భద్రతా బలగాలతో భారీ ఆపరేషన్ చేపట్టింది. కర్రిగుట్టలు 280 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణం చత్తీస్‌గఢ్ తెలంగాణ రాష్ర్టాలలో విస్తరించి ఉండటం నిటారైన గుట్టల్లో సెర్చ్ ఆపరేషన్ పెద్ద సవాల్ గా మారింది. ఆపరేషన్ జరిగిన రెండు నెలలపాటు హెలికాప్టర్లు డ్రోన్లు థర్మల్ ఇమేజింగ్ వంటి అత్యాధుని పద్దతిలో నిఘా ఉంచి ఆపరేషన్ నిర్వహించారు. ఆ ఆపరేషన్ వేసవికాలం కావడంతో అక్కడ కూబింగ్ భద్రతా బలహాలకు సవాల్ గా మారింది. ఎంతో మంది అనార్యంపాలైనా సెర్చ్ ఆపరేషన్ కొనసాగించారు. ఎన్ కౌంటర్లో ముప్పైకి పైగా మావోయిస్టులు మృతిచెందారు. ఆపరేషన్ కొనసాగుతుండగానే పాకిస్తాన్ పై ఆపరేషన్ సింధూర్ చేపట్టింది. కేంద్ర ప్రభుత్వం దీంతో కర్రిగుట్టల్లో ఉన్న భద్రతా బలగాలను వెనక్కి రప్పించింది. దీని వలన మావోయిస్టులకు కొంత ఉపశమనం కలిగింది. కర్రిగుట్టల్లోని గుహల్లో దాగి ఉన్న నక్సల్స్ ఇక మనుగడ కష్టతరం అని భావించి లొజగుబాటు ఉపక్రమిజచారు. మరికొందరు అనేక ధఫల్లో జరిగిన ఎన్ కౌంటర్లలో మృతిచెందగా కేంద్ర కమిటి సభ్యులు ఆశన్న మల్లోజులు రాష్ట్ర కమిటి సభ్యులు చంద్రన్న బండి ప్రకాష్ ఆజాద్ మరికొందరు ముఖ్యనేతలు వివిధ కేడర్లకు చెందిన నాయకులు సభ్యులు భారీగా లొంగిపొయారు. అయితే ఆపరేషన్ కర్రిగుట్టల సమయంలో అక్కడ బేస్ క్యాంపుల నిర్మాణం చేపట్టాల్సి ఉన్నా తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో సాధ్యపడలేదు. వర్షాకాలంలోను సెర్చ్ ఆపరేషన్ చేపట్టిన బలగాలు సత్ఫలితాలు సాదించారు. కర్రిగుట్టలను షెల్డర్ జోన్ ఏర్పాటు చేసుకొని మరికొంత మంది మావోయిస్టులు ఉన్నారని వారిని సైతం కట్టడి చేసేందుకు నూతనంగా రెండు బేస్ ల నిర్మాణం చేపట్టగా నూతనంగా వాజేడులో మరో బేస్ ను ఏర్పాటు చేసింది కేంద్ర ప్రభుత్వం ఆయా బేస్ ల ద్వారా కర్రిగుట్టల్లో సెర్చ్ ఆపరేషన్ భద్రతా బలగాలకు సులభతరం కాగా మావోయిస్టుల మనుగడ మరింత ప్రశ్నార్థకంగా మారనుంది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా 2026 మార్చి 30 నాటికి మావోయిస్టు రహిత దేశం చూస్తారని ప్రకటించిన గడువులోపే మావోల అంతం తప్పగా అన్న సందేహాలు విష్లేషకుల్లో వ్యక్తం అవుతుండగా మావోల అంతం సాద్యంకాదని ఉద్యమానికి అంతం ఉండదని మారో మార్గంలో నూతన విప్లవానికి నాంది పలుకుందని మేధావి వర్గాల వాధనలు వినిపిస్తున్నారు. చత్తీస్‌గఢ్ అటవీప్రాంతంలో నిలవైవున్న అపార ఖనిజ సంపదను కార్పోరేట్ శక్తులకు దారదత్తం చేసేందుకు అక్కడ అడ్డుగా ఉన్న నక్సల్స్ తొలగిస్తే ఖనిజ సంపద తరలింపుకు మార్గ సుగుమం అవుతుందని భావించి ఆపరేషన్ కగార్ లో భాగంగా ఆపరేషన్ కర్రిగుట్టలు చేపట్టిందని మానవ హక్కులసంఘాల నేతలు మేధావి వర్గాల వాధన మరోవైపు ఇప్పటికే ఖనిజ సంపద తరలింపుకు భారీఎత్తున అడవుల్లో యంత్రాలకు చెప్పారని పచ్చని అడవితల్లి ఎర్రనేలగా మారుతుందని సోషల్ మీడియా విషయం చక్కర్లు కొడుతుంది. ఏది ఏమైనప్పటికీ అపరేషన్ కర్రిగుట్టలతో మావోయిస్టుల మనుగడ మరింత కష్టతరం కానుంది...

---

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు


మానకొండూర్ ,ప్రభాతవార్త:



చెంజర్ల గ్రామంలో ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మహమ్మద్ అబ్దుల్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలైనట్లు మంగళవారం తెలి పారు. స్థానికలు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం, కొల్లాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ తన ద్విచక్ర వాహనంపై పని నిమిత్తం కొనరావుపేట మండలం నాగారం వెళ్లి తిరిగి వెళ్తుండగా చెంజర్ల బ్రిడ్జి సమీపంలో కుక్క అడ్డు రావడంతో బైకు అదుపుతప్పి కిందపడడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు 108 వాహనంలో కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలిం చినట్లు 108 సిబ్బంది గూడూరి సతీష్ రెడ్డి, గోపి కృష్ణ తెలిపారు.

## ఉరివేసుకొని ఆత్మహత్య

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



గోదావరిఖని ద్వారకా నగర్‌కు చెందిన బండారి రాములు (65) అనే సింగరేణి రిటైర్డు ఉద్యోగి మంగళవారం తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. గత కొంత కాలంగా రాములు మానసిక ఆరోగ్యం బాగా లేక బాధ పడుతున్నాడని, ఇప్పటికీ రెండు సార్లు ఆత్మహత్యకు ప్రయత్నం చేశాడని తెలిపారు. ఈ నెల 24న భోజనం చేసి పడుకు న్నాడని, ఉదయం 3గంటల సమయంలో అతని భార్య భాగ్యలక్ష్మి మూత్ర విసర్జనకు లేసి చూడగా తన భర్త బండారి రాములు ఇంట్లో ఉన్న సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపింది. ఈ మేరకు మృతుని భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గోదావరిఖని వన్‌టౌన్ హెడ్ కానిస్టేబుల్ బొజ్జ సురేందర్ తెలిపారు.

## విద్యుత్ షాక్ ఎద్దు మృతి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన గోదారి చంద్రయ్య అనే రైతుకు చెందిన ఎద్దు విద్యుత్ షాక్ మృతి చెందింది బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం రెండు ఎద్దులను మేత కోసం గ్రామ శివారు వద్దకు తీసుకువెళ్లి మేపుతుండగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఎర్త్ వైర్ తాకి ప్రమాదానికి గురైంది దీని విలువ సుమారు 70000 ఉంటుందని బాధితుడు తెలిపారు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## అడవీ శ్రీరాంపూర్‌లో ఎక్సైజ్ దాడులు

**300 లీటర్ల ఇప్పపువ్వు, బెల్లం పానకం ధ్వంసం**

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని అడవీ శ్రీరాంపూర్ గ్రామ కోయ చెరువు సమీపంలోని అటవీ ప్రాంతంలో నాటు సారాయి తయారీ కేంద్రంపై మంథని ఎక్సైజ్ పోలీసులు మంగళవారం దాడులు నిర్వహించారు. నాటు సారాయి తయారు చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు నాటుసారాయి కేంద్రం వద్దకు వెళ్లి తయారీకి సిద్ధంగా ఉంచిన సుమారు 300 లీటర్ల ఇప్పపువ్వు, బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో మంథని ఎక్సైజ్ ఎస్ఐ సాయి కుమార్, సిబ్బంది శ్రీనివాస్, రఘు, నిరంజన్, రవి ఉన్నారు.

---

## మూడు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు

**అమలులోకి ఎన్నికల కోడ్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా మూడు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ఖరారయ్యింది. డిసెంబర్ 11న తొలి విడత, 14న రెండవ విడత, 17న మూడవ విడత ఎన్నికలు నిర్వహించనున్నారు. మొదటి విడత నామినేషన్లు ఈ నెల 27వ తేదీ నుంచి, రెండవ విడత నామినేషన్లు ఈ నెల 30వ తేదీ నుంచి, మూడవ విడత నామినేషన్లు డిసెంబ 3వ తేదీ నుంచి స్వీకరించనున్నారు. ఎన్నికలు జరిగే తేదీల్లో మధ్యాహ్నం 1గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2గంటల తర్వాత ఓట్ల కౌంటింగ్ నిర్వహించనున్నట్లుగా ఆ నోటిఫికేషన్లో పేర్కొన్నారు.

ఇది ఇలా ఉంటే పెద్దపల్లి జిల్లాలోని మూడు నియోజక వర్గాల్లో 263 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి నియోజక వర్గ పరిధిలో గల శ్రీరాంపూర్, మంథని నియోజక వర్గంలోని కమాన్‌పూర్, రామగిరి, ముత్తారం, మంథని మండలాల్లోని 99 గ్రామ పంచాయతీలకు మొదటి విడత కింద ఎన్నికలు నిర్వహించనున్నారు. అదేవిధంగా రామగుండం నియోజక వర్గంలోని పాలకుర్తి, అంతర్గాం, ధర్మపురి నియోజక వర్గంలోని ధర్మారం, పెద్దపల్లి నియోజక వర్గంలో జూలపల్లి మండలాల్లోని 73 గ్రామ పంచాయతీలకు రెండవ విడతలో ఎన్నికలు చేపట్టనున్నారు. అదేవిధంగా పెద్దపల్లి నియోజక వర్గంలోని సుల్తానాబాద్, ఎలిగేడు, పెద్దపల్లి, ఓదెల మండలాల్లోని 91 గ్రామ పంచాయతీలకు మూడవ విడత కింద ఎన్నికలు చేపట్టనున్నారు.

## గుంతలను పూడ్పించిన పెద్దపల్లి రూరల్ ఎస్ఐ

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి నుంచి ధర్మారం వెళ్లే రోడ్డు మార్గంలో ఉన్న గుంతలను పెద్దపల్లి రూరల్ ఎస్ఐ బుద్ధే మల్లేష్ మంగళవారం పూడ్పించారు. రోడ్డుపై గుంతల కారణంగా అధికారం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున, ప్రమాదాలను నివారించడానికి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్ఐ తన సిబ్బందితో కలిసి కలిసి కంకర, సిమెంట్‌తో రోడ్డుపై గుంతలను పూడ్చివేయించారు. దీంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.



## అయ్యప్ప స్వామి దేవాలయంలో హోమాలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రి నగర్ లో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన వేడుకల్లో భాగంగా రెండవ రోజు మంగళవారం అంగరంగా వైభవంగా కన్నుల పండువగా హోమాలు, కుంకుమ పూజలు వేద పండితుల మధ్యన ఘనంగా నిర్వహించారు. కుంకుమ పూజలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు. బుధవారం అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన వేడుక ఘనంగా జరగనుంది. అయ్యప్ప స్వామి దేవాలయం ట్రస్టు వ్యవస్థాపకులు, చైర్మన్ సాయిరి పద్మ మహేందర్ దంపతుల ఆధ్వర్యం లో పెద్ద ఎత్తున వేడుకల ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ గౌరవాధ్యక్షులు గురుస్వామి మిట్టపల్లి మురళీధర్ , యంత్ర ప్రతిష్టాపకులు , ఆధర్వణ వేద పండితులు ఉప్పర మల్యాల లక్ష్మణ శర్మ , ఆలయ పురోహితులు గూడ రమేష్ శర్మ , శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ మారవేణి లచ్చయ్య , ఆలయ చీఫ్ అడ్వైజర్ కందుకూరి ప్రకాష్, ముత్యాల రవీందర్, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సింగరేణిలో లేబర్ కోడ్స్ పై అలజడి

గోదావరిఖని ,ప్రభాతవార్త:

కేంద్రంలో బిజెపి మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన కార్మిక చట్టాలపై సింగరేణిలో ఆగ్రహావేశం చెలరేగింది. కేంద్రం రూపొందించిన 29 కార్మిక చట్టాలను 4 కొత్త కోడ్లుగా మార్చడం కార్మిక వర్గాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేసింది. ఈ నేపథ్యంలో సింగరేణి వ్యాప్తంగా కార్మిక సంఘాలు ఐక్యవేదికగా ఏర్పడి, ప్రతి బావిలో, శాఖల్లో కార్మికులు నల్ల బాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. తూ ఇంక్లైన్ బావిలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో సింగరేణి బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, వర్తమాన అధ్యక్షులు మాదాసు రామ్మూర్తి, ఉపాధ్యక్షులు రాగ వడ్డేపల్లి శంకర్ అధ్యక్షతన రంగు శ్రీనివాస్ (ఏఐటీయూసీ), గుండేటి శ్రీనివాస్ (ఐఎన్టీయూసీ), మెండ శ్రీను (సి ఐ టి యు), శేషగిరి (టిబిజికెఎస్) తదితర నాయకులు పాల్గొన్నారు. వీరు కార్మికులకు నల్ల బాడ్జీలు పెట్టి, నూతన లేబర్ కోడ్ల ప్రతులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పిట్ కార్యదర్శి ఉప్పులేటి తిరుపతి, పొన్నాల వెంకటయ్య, సిరిపురం నరసయ్య, అనవేని శంకర్, మీసరాజు, దేవేందర్, భాస్కర్, టిప్పు, రాజు, ప్రసాద్, ప్రవీణ్, ప్రదీప్, మధు తదితర నాయకులు పాల్గొన్నారు.

## సమస్యకు శాశ్వత పరిష్కారానికై నిధులు మంజూరు చేసిన ప్రభుత్వ విప్

కథలాపూర్, ప్రభాతవార్త :



మండలంలోని గంభీర్పూర్ గ్రామము నుండి బొమ్మేన గ్రామానికి వెళ్లే మార్గంలో నూతన డ్రైనేజీ నిర్మాణానికై రూ.16 లక్షల మంజూరు చేసిన సందర్భంగా ప్రజా ప్రభుత్వ నాయకులు, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి సీతక్క, స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి నాగరాజు మాట్లాడుతూ గంభీర్ పూర్ గ్రామానికి గతంలో 15 లక్షల నిధులను డ్రైనేజ్ నిర్మాణం కోసం మంజూరు చేశారని, భూ యజమానుల నుండి సహకారం లేకపోవడంతో ఆ నిధులను గంభీపూర్ గ్రామంలోనే మరోచోట డ్రైనేజీ పనుల నిమిత్తం ఉపయోగించడం జరిగిందని వివరించారు. గతంలో ఎన్నో మార్లు తమతో గంభీర్ పూర్ గ్రామం గురించి చర్చించారని డ్రైనేజీ నిర్మాణానికి ఇట్టి రూపాయలు సరిపోకపోతే ఇంకా కూడా మంజూరు చేయడానికి తాను సిద్ధంగా ఉన్నట్టు తెలిపారని, కానీ డ్రైనేజీ నిర్మాణం సకాలంలో పూర్తి చేయాలని తమతో తెలిపారన్నారు. తమ గ్రామంలోని సమస్యను తెలిపిన వెంటనే స్పందించి నిధులను మంజూరు చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు గంభీర్ పూర్ గ్రామ పెద్దలు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్, రాష్ట్ర చేనేత కార్యదర్శి పులి హరిప్రసాద్, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్, మండల కార్యవర్గ సభ్యుడు జవ్వాజి రవి, బీసీ సెల్ అధ్యక్షుడు లింగాగౌడ్, ఏఎంసి డైరెక్టర్ జవాజి చౌదరిలతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామంలోని రైతు వేదికలో కోరుట్ల నియోజకవర్గ స్థాయి వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజ గౌడ్ చేశారు. జగిత్యాల జిల్లా గ్రామీణాభి వృద్ధి సంస్థ మరియు సెర్ప్ ఆధ్వర్యంలో కోరుట్ల నియోజకవర్గంలో 2766 స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 2 కోట్ల 58 లక్షలు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. మహిళాభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి,సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వివరించారు. రాష్ట్రంలో మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం మహిళలకు పెట్రోల్ బంక్ ల ఏర్పాటు, ఆర్టీసీ బస్సులు, సోలార్ ప్లాంట్, స్కూల్ యూనిఫామ్ లు, మహిళా సంఘాలకు అప్పగించడం జరిగిందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం అమలు చేయడం జరిగిందని, వడ్డీలేని రుణాల పంపిణీ పై మహిళలందరికి అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జివాకర్ రెడ్డి, ఎంపిడివో రామకృష్ణ, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా, మండల, గ్రామ సమాఖ్య సభ్యులు, సెర్ప్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ చెక్కులు, ఇందిరమ్మ చీరలు పంపిణీ

చొప్పదండి ప్రభాతవార్త,

మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలోశాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు గ్రామం లో ఇందిరమ్మ చీరలు సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాలా రాజేందర్, యువజన కాంగ్రేస్ అసెంబ్లీ జనరల్ సెక్రటరీ కోలపురి శ్రీకాంత్ మాజీ జడ్పీటీసీ దుంపల మోహన్, నాయకులు కంది అంజయ్య ఆకుల సత్తయ్య, సచిన్, శేఖర్, బక్కయ్య మహిళా సంఘా సభ్యులు గ్రామ ప్రజలు పాలుగోన్నారు

## సంజయ్ కి రాజకీయ పరిజ్ఞానం లేదు

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కి రాజకీయ పరిజ్ఞానం లేదని ప్రజా సమస్యల పట్ల అవగాహన అసలే లేదని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు అన్నారు. కోరుట్లలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం ద్వారా తాను తన కుటుంబ అవసరాలు తీర్చుకోగలిగానని, హైదరాబాదులో రియల్ ఎస్టేట్ అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాలన్నారు. కల్వకుంట్ల సంజయ్ కి అవగాహన లేక ఆవేశంతో రియల్ ఎస్టేట్ వ్యాపారిఅని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కించపరుస్తున్నాడని రియల్ ఎస్టేట్ వ్యాపారం అనేది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ లాగా దొంగ పాస్పోర్టులు సృష్టించి అక్రమంగా ప్రజలను విదేశాలకు పంపి మోసగించినట్లు కాదని అన్నారు. స్థిరాస్తి వ్యాపారానికి చట్టబద్ధత ఉందని ఈ విషయంలో కూడా కనీస పరిజ్ఞానం లేకుండా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడడం శోచనీయమని అన్నారు. కల్వకుంట సంజయ్ నిన్న మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు నాయుడు ఎకరానికి 90 పైసల చొప్పున పరిశ్రమలకోసం ఇస్తున్నాడని వారికి పరిశ్రమలు అవసరమనికానీ తెలంగాణలో 6000 రూపాయలకు ఇస్తున్నాడని సంజయ్ చెప్పాడని సంజయ్ కి ఏ మాత్రం అవగాహన ఉందోదీనిని బట్టే అర్థమవుతుందన్నారు.

## జగిత్యాల డిసిసి అధ్యక్షులుకి ఘన సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త :



ఇటీవల డిసిసి అధ్యక్షుల నియామకంలో భాగంగా జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్నికైన నందయ్యను మంగళవారం కోరుట్ల పట్టణ డీలర్ల పక్షాన ఆత్మీయంగా సన్మానించారు. రాబోయే రోజుల్లో మరెన్నో ఉన్నంత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జేరుపోతుల శంకర్, మగ్గిడి వెంకటి, ఎల్లంకి రమేష్, నూనె నవీన్, శ్రీపతి పరమేశ్వర్, గుడ్ల శ్రీనివాస్, ఆడెపు సతీష్, శ్రీమన్నారాయణ, తాటికొండ అశోక్, కుంచెం వెంకటేష్, ఇంతియాజ్ లు కోరుట్ల పట్టణ డీలర్ అసోసియేషన్ పాల్గొన్నారు.

## మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** జమ్మికుంట మండలం వావిలాల, గోపాలపురం గ్రామంలో మంగళవారం ఇందిరా మహిళ శక్తి చీరలను మహిళలకు వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అన్ని మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం మహిళల శ్రేయస్సు కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నదని తెలిపారు. ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు చీరల పంపిణీ సకాలంలో జరుగుతుందని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన చీరలు నాణ్యతలేనివని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న చీరలు ఉపయోగకరంగా, ప్రతి మహిళ సగౌరవంగా ధరించగల నాణ్యతతో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘాల అధ్యక్షులు అనిత, శోభ, లావణ్య, సంధ్య, జక్కన్న, సరిత, వివోలు చేపూరి గట్టయ్య, ఉమా, నర్సయ్య, శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి రాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**-- ఇల్లందకుంటలో....** ఇల్లందకుంట మండలంలోని ఇల్లందకుంట గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ కార్యక్రమంలో పాల్గొని స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రాచపల్లి స్వామి, గ్రామ పంచాయతీ కార్యదర్శి అనుమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కనుమల్ల సంపత్, పెద్ది శివకుమార్, గోలి కిరణ్, మీస రాజయ్య, మంకు ఐలయ్య, భోగం పృథ్వీ, గుండారపు సాయి, గంగారపు మహేష్, పైడిపల్లి దేవేందర్, మారపెల్లి వంశీ, మారపెల్లి సదయ్య, జాక్కు కుమార్, రేణికుంట్ల రవీందర్, కారోబార్ కొత్తూరు కుమార్, వీవోఏలు ఏ. కవిత, పి. శారద, ఆర్. రజిత, ఆర్. రాధిక, సిసిలు మొగిలి, జనార్దన్, శ్రీనివాస్, వీవోవోబిలు షహనాజ్, భవాని, హరిప్రియ, జ్యోతి, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ తనిఖీ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామంలో మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజా గౌడ్ ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పరిషత్ హై స్కూల్లో మధ్యాహ్నా భోజనము పరిశీలించారు. అనంతరం ప్రైమరీ హెల్త్ సెంటర్లో రోగులకు అందిస్తున్న సేవలు గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వోదెల రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని యూసుఫ్ నగర్, మాదాపూర్ గ్రామాల్లో మంగళ వారం ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ ని కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు పంపిణీ చేశారు. నూతన రోడ్డు కు మాజీ మంత్రివర్యులు స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు పేరును నామకరణం చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజి రెడ్డి, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, తిరుమల సత్యనారాయణ, కోరుట్ల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు ముక్కెర లింబాద్రి యూసుఫ్ నగర్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోప్ సురేష్, మాజీ ఎంపీటీసీ ప్రియాంక సురేష్ గౌడ్, సరుగు సురేష్, చొప్పరి నారాయణ, రాస మల్ల రాజేందర్, లింగంపల్లి రవి, లక్పతి, వెంకటస్వామి, గ్రామ మహిళలు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## లిటిల్ ఐలాండ్ లో దంత వైద్య శిబిరం

చొప్పదండి ప్రభాతవార్త,

పట్టణంలోని లిటిల్ ఐలాండ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లోని విద్యార్థులకు ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ మేరకు పాఠశాల కరస్పాండెంట్ కడారి రవికుమార్ చెప్పండి పట్టణంలోని సాయి దుర్గ దంత వైద్యశాల సౌజన్యంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు దంత వైద్యులు వెంకటేష్ ఫయాజ్ అహ్మద్ విద్యార్థులకు దంత వైద్య పరీక్షలను నిర్వహించి పలు సూచనలు చేశారు దంతాలను సంరక్షించుకోవాలని సూచించారు విద్యార్థులు తీపి పదార్థాలను చల్లని పదార్థాలను తీసుకునేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా ఉచితంగా పరీక్షలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కడారి రవికుమార్ పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు

# ఆకాశమే హద్దుగా మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

– ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

– వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, ఇన్‌ఛార్జి కలెక్టర్

వేములవాడ, ప్రభాతవార్త:



ఆకాశమే హద్దుగా మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడలోని ఓ ఫంక్షన్ హాల్ మంగళవారం ఇందిరా మహిళా శక్తి కింద ఎస్‌హెచ్‌జీలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్‌తో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కింద రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వర్లు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఇప్పటి వరకు మూడు విడతల్లో ఎస్‌హెచ్‌జీలకు వడ్డీ రుణాలు పంపిణీ చేశామన్నారు. జిల్లాలోని స్వయం సహాయ మహిళా సంఘాలు 8871 ఎస్‌హెచ్‌జీలకు దాదాపు రూ.8కోట్ల 12లక్షలు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమా అయ్యాయని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం మొదటి విడతలో 7802 ఎస్‌హెచ్‌జీలకు రూ.7.40కోట్లు, రెండో విడతలో 8552 ఎస్‌హెచ్‌జీలకు రూ.11.78కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసిందని గుర్తు చేశారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇప్పటి దాకా రూ.100కోట్ల 10లక్షల ఆర్థిక సహాయం రాష్ట్ర ప్రభుత్వం చేసిందని తెలిపారు. మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరలు జిల్లాలో ఇప్పటి దాకా 1,14,000 చీరలు పంపిణీ చేశామని తెలిపారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆల విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక ఉన్నతితో రాష్ట్ర ప్రగతి సాధ్యమనే ఉద్దేశ్యంతో ప్రతి ప్రభుత్వ పథకంలో వారిని భాగస్వామ్యులను రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రొండి రాజు, చెలకల తిరుపతి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, ఆర్డీఓ రాధాబాయ్, డీఆర్‌డీఓ శేషాద్రి తదితరులున్నారు.

## అల్ఫోర్స్ లో ఘనంగా థాంక్స్ గివింగ్ మహోత్సవం

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:




విద్యార్థులకు నైతిక విలువలను నేర్పడం చాలా విశిష్టమైనదని, సమాజంలో పలు అంశాల పట్ల నిర్ణయం తీసుకునేందుకు ఆస్కారం ఉంటుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం వావిలాల పల్లి లోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ నెక్స్ లో ఏర్పాటు చేసినటువంటి "థాంక్స్ గివింగ్" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు.విద్యార్థులకు పలు అంశాలను నైతికంగా బోధించాలని, ఏం చేయాలి ఏం చేయవద్దు అని విషయాలను చాలా జాగ్రత్తగా సంక్షిప్తంగా తెలియపరచవలసిన అవసరం ఎంతగానో ఉందని చెప్పారు.నేటి కాలంలో చాలామంది విద్యార్థులు అనేక వ్యసనాలకు బానిసలు అవుతున్నారని, అద్భుతమైన జీవితాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు తల్లిదండ్రులు, గురువులు చక్కగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. పుస్తకం పఠనం ద్వారా విద్యార్థులకు, జ్ఞాపక శక్తి సైతం పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## అస్మిత అథ్లెటిక్స్‌లో నిజామాబాద్ విద్యార్థుల హవా

కోనరావుపేటరూరల్ ప్రభాత వార్త:

జిల్లా స్థాయిలో నిర్వహించిన అస్మిత అథ్లెటిక్స్‌లో నిజామాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత విద్యార్థులు హవా చూపారు. అండర్16 లాంగ్ జంప్‌లో వర్ష మొదటి స్థానం, అండర్14 ట్రయథలిన్ విభాగంలో అనన్య, నస్రీన్, రెండు, మూడు స్థానాలలో, అండర్14 జావిలిన్ త్రో విభాగంలో ఆసిఫా, నస్రీన్ రెండు, మూడు స్థానాలలో ప్రతిభ కనబర్చారు. ఈ క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ బొజ్జ చంద్రశేఖర్ తెలిపారు. విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు షాబొద్దిన్, పీఈడీ అజయ్‌కుమార్ అభినందించారు

## జీపీ కార్మికురాలు అనారోగ్యంతో మృతి

చందాలతో అంత్యక్రియలు చేసిన గ్రామస్తులు

నిజామాబాద్‌లో విషాదం



**కోనరావుపేటరూరల్, ప్రభాత వార్త:** గ్రామ పంచాయతీ కార్మికురాలు అనారోగ్యంతో బాధపడు తూ మృతిచెందిన ఘటన మండలంలోని నిజామాబాద్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బట్టు భూదవ్వ (52) అనే మహిళ గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికురాలుగా గత కొన్ని సంవత్సరాల నుండి నిర్వహిస్తుంది. తన భర్త గతంలో అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందగా, అదే ఉద్యోగాన్ని భూదవ్వ నిర్వహిస్తుంది. ఈక్రమంలో వారం రోజుల క్రితం నుండి తీవ్ర జ్వరంతో పాటు దగ్గు, దమ్ము వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ అస్వస్థతకు గురైంది. ఆర్థికంగా లేకపోవడం పేద కుటుంబం కావడం, డబ్బులు లేక ఇంటి వద్దనే ఉండిపోయింది. సోమవారం రాత్రి సమయాన తీవ్ర అస్వస్థతకు గురికాగా గమనించిన కుటుంబ సభ్యులు అంబులెన్స్‌లో మెరుగైన చికిత్స కోసం సిరిసిల్ల ఏరియా దవాఖానకు తరలించారు. కానీ మార్గమధ్యలోనే భూదవ్వ మృతిచెందినట్లు తెలిపారు.దీంతో గ్రామంలో విషాదం నెలకొనగా కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. మృతురాలికి ఇద్దరు కూతుళ్లు జ్యోతి, స్వప్న ఉండగా వారికి వాహమైంది. ఇది ఇలా ఉండగా భూదవ్వ మృతిచెందడంతో అంత్యక్రియల కోసం గ్రామపంచాయతీ కార్యదర్శి తిరుపతి గ్రామపంచాయతీ నుండి రూ.10వేలు, గ్రామస్తులు చందాలు పోగు చేసి అంత్యక్రియలు నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్మికురాలి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పభుత్వ ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ శిబిరం

వేములవాడ, ప్రభాతవార్త:

కుటుంబ నియంత్రణ వారోత్సవాల్లో భాగంగా వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో ఉచిత కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఇందులో మొత్తం 31 మంది మగవారికి కుటుంబ నియంత్రణ కోతకుట్లులేని ఆపరేషన్లు జరిగాయి. ఈ శిబిరంలో వేములవాడ, బోయినపల్లి, ఎల్లారెడ్డిపేట మండలాలకు చెందిన వారు పాల్గొని ఆపరేషన్లు చేయించుకున్నారు. డాక్టర్లు పెంచలయ్య, రమేష్, సంపత్ కుమార్ ఈ శిబిరంలో పాల్గొన్నారు. శిబిరాన్ని విజయవంతం చేసిన మండల వైద్యులు, ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య అభినందనలు తెలిపారు.

## విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యము పెంపొందించాలి

మండల విద్యాధికారి మురళీనాయక్

కోనరావుపేటరూరల్,ప్రభాత వార్త:




విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంచి, డిసెంబర్ లో జరిగే న్యాస్ (పరాక్) పరీక్షకు సన్నద్ధం చేయాలని మండల విద్యాధికారి మురళీ నాయక్ కోరారు.మంగళవారం ధర్మారం జడ్పి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జీవశాస్త్ర కాంప్లెక్స్ సమావేశానికి హాజరై మాట్లాడారు. పరాక్ పరీక్ష ఫలితాల్లో మన జిల్లా 14వ స్థానంలో ఉందని, ఉపాధ్యాయులు సమిష్టిగా కష్టపడి జిల్లా స్థానాన్ని మొదటి స్థానంలో నిలిపేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్పీలు తిరుపతి రెడ్డి, వెంకట్రామరెడ్డి జీవశాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుంది

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం సంకపల్లి గ్రామానికి చెందిన 50 మంది మహిళలు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు... ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అందజేస్తున్న పథకాలు, పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి విషయాల గురించి మహిళలకు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో సబండ వర్గాలకు న్యాయం జరుగుతుందని, మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. ముంపు గ్రామాల సమస్యల పరిష్కారం కోసం ప్రతినిత్యం కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం మహిళలు మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి నేడు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని, వారి వెంటే ఉండి పార్టీ అభివృద్ధి కోసం, నియోజకవర్గ అభివృద్ధిలో తోడుంటామని తెలిపారు..

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిని కలిసిన చందుర్తి మండల నాయకులు

చందుర్తి ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియామకమైన సంగీతం శ్రీనివాస్ ను మంగళవారం చందుర్తి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం ఆధ్వర్యంలో నాయకులు సిరిసిల్ల జిల్లా కార్యాలయంలో సంగీతం శ్రీనివాస్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణాల రవీందర్ రెడ్డి, దూది శ్రీనివాసరెడ్డి, ధర్మపురి శ్రీనివాస్, గంట మల్లేశం, రహీం, వట్టిమల్ల రవి, సంటి దాసు, ఆదిత్య రెడ్డి, నాగం గణేష్, అజయ్ తదితరులు ఉన్నారు.

## ఆలయంలో దొంగతనానికి పాల్పడిన వ్యక్తికి జైలు శిక్ష

చందుర్తి ప్రభాతవార్త

చందుర్తి మండల కేంద్ర శివారుల్లోని దుర్గ మత ఆలయం లో గత సంవత్సరం దొంగతనానికి పాల్పడిన హుస్నాబాద్ మండలం అంకుస్నాపూర్ గ్రామానికి చెందిన శివరాత్రి సంపత్ కు ఒక సంవత్సరం నాలుగు నెలల జైలు శిక్ష, 200 రూపాయల జరిమానా విధిస్తూ వేములవాడ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ కిరణ్మయి తీర్పును వెలువరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గత సంవత్సరం జూన్ 30వ తేదీ ఆలయ పూజారి మురళి గుడి వద్దకు వెళ్లగా తాళం పగిలి ఉంది. ఆలయం లోని అమ్మవారి రెండున్నర గ్రాముల బంగారు పుస్తెలు, రెండు తులాల వెండి మట్టెలు, మొత్తం 8,500 విలువ గల సామాగ్రి ని దొంగలించారు. చందుర్తి మండల కేంద్రానికి చెందిన దారం చంద్రం ఇచ్చిన ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై సిహెచ్, శ్రీకాంత్ దర్యాప్తు చేసి ఛార్జిషీట్ దాఖలు చేయగా సోమవారం నాడు తీర్పు వెలువరించారు. ఆధారాల ప్రవేశపెట్టి విచారణ త్వరగా అవడానికి కృషి చేసిన కోర్టు కానిస్టేబుల్ తిరుపతి ని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే, చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు అభినందించారు.

## గుప్తనిధుల పేరిట ఘరానా మోసం

రూ. 4 లక్షలు వసూలు చేసిన వ్యక్తులు

ఠాణాలో బాధితుల ఫిర్యాదు

కోనరావుపేట ప్రభాతవార్త



ఇంట్లో గుప్త నిధులు ఉన్నాయంటూ వాటిని వెలికి తీయాలనిరూ. 4 లక్షలు వసూలు చేసిన ఉదంతం బయటపడింది. బాధితుల ఫిర్యాధు మేరకు... కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన దుగ్గ వేణు అనే అతని ఇంటిలో బంగారు నిధులు దాగి ఉన్నాయని సిరిసిల్ల శివారులోని పెద్దూరుకు చెందిన మేకల నరేశ్ కడవంచ ప్రసాద్, సదుల దేవేందర్, సదుల రాజేశం అనే వ్యక్తులు నమ్మబలికారు. వాటిని బయటకు తీయాలంటే ఖర్చు అవుతుందని నమ్మబలుకుతూ పలుమార్లు కలిపి రూ. నాలుగు లక్షల 8 వేలు వసూలు చేశారు. తర్వాత మొహం చాటేయడంతో మోసపోయానని తెలుసుకున్న బాధితుడు కొనరావుపేట పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఫిర్యాదు చేశాడు. బాధితుని ఫిర్యాదు తెలిపారు మేరకు నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు

# లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

**కాంగ్రేస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు.**

**సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం**

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** ప్రజలకు వివిధ రకాల ఉచిత సేవలు అందిస్తున్న లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని కాంగ్రేస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు.మండలంలోని చౌలమద్ది గ్రామంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వెలమల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో,సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మెటుపల్లి సౌజన్యంతో రేకుర్తి కంటి హాస్పిటల్ వైద్యులు మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రేస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు హాజరై మాట్లాడుతూ..మెటుపల్లి లయన్స్ క్లబ్ పట్టణంలో, మండలంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ప్రజలకు ఉపయోగకరమైన సేవా కార్యక్రమాలు చేయడంలో లయన్స్ క్లబ్ మాత్రమే మొదటి స్థానంలో ఉంటుందని,దీనిని పట్టణ, గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఉచిత నేత్ర వైద్య శిబిరం అన్ని మండలాల్లో చేశారని,ఇది చాలా మంచి కార్యక్రమం అని కొనియాడారు.వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్న లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెలుముల శ్రీనివాసరావు అధ్యక్షతన లైన్స్ క్లబ్ సభ్యులందరికీ జువ్వాడి



కృతజ్ఞతలు తెలిపారు.అలాగే లయన్స్ క్లబ్ అధ్యక్షులు స్థలం అడిగారని, స్థలం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెలుమల శ్రీనివాసరావు మాట్లాడుతూ.. సురక్ష మల్టీ హాస్పిటల్ తరఫున డాక్టర్ రమేష్ ఉచిత కంటి శిబిరం స్పాన్సర్ చేస్తున్నారని,వారికి లయన్స్ క్లబ్ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని,లయన్స్ క్లబ్ సేవా కార్య క్రమాల్లో ముందుంటుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ గడ్డం రమేష్ రెడ్డి(సురక్ష హాస్పిటల్),మాజీ జెడ్పిసి ఆకుల లింగారెడ్డి,మాజీ సర్పంచ్ గడ్డం లింగారెడ్డి,వేములవాడ చంద్రశేఖర్, ఇల్లేందుల శ్రీనివాస్, ఆల్ రౌండర్ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి శిశు మందిర్‌లో వందేమాతరం గీతం ఆలాపన

**మెట్ పల్లి కల్చరల్, ప్రభాతవార్త:**



భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ, అభియాన్ జిల్లా కోకన్వీనర్ సుధవేణి మహేష్ ఆధ్వర్యంలో మంగళవారం వందేమాతరం గేయాన్ని రచించి 150 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా..స్థానిక సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో సామూహిక వందేమాతర గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా బిజెపి వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ ఛేన్నమనేని వికాస్ రావు జగిత్యాల్ బిజెపి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ శ్రీ బంకిం చంద్ర చటర్జీ రచించి న ఈ గేయం మన దేశ స్వాతంత్ర పోరాటంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రణ నినాదం లో నిలిచిందని ఈ గేయం యావద్దేశాన్ని ఉద్యమ స్ఫూర్తితో నడిపించిందని ఈ గేయం బ్రిటిష్లను మన దేశం నుండి పారదోలేందుకు మన స్వాతంత్ర సమరయోధులకు ఎంతో ధైర్యాన్ని నింపిందని అందుకే ఈ 150 సంవత్సరాల సందర్భంగా ఈ గేయాన్ని ప్రతి పల్లె పల్లెకు ప్రతి పౌరునికి ప్రతి విద్యార్థి విద్యార్థులకు చేరే విధంగా ప్రతి ఒక్కరి మదిలో దేశభక్తి నింపె విధంగా కార్యక్రమాన్ని చేపట్టాలని మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారని అందుకే ప్రతి ఒక్కరు కూడా మన దేశం కొరకు ఎటువంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో అభియాన్ కన్వీనర్ సుధవేని మహేష్ పట్టణ ప్రధాన కార్యదర్శిలు చెట్ల పెల్లి సాగర్ ఎర్ర రాజేందర్ పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొనికెళ నవీన్ సాడిగే మహేష్, సీనియర్ నాయకులు మాసం ప్రసాద్, తిరుమల వాసు,గండె నవీన్,గిన్నెల శ్రీకాంత్, తోట రాజేశం, గుద్దేటి రాజేందర్, రాధారపు సత్యనారాయణ,ఓం ప్రకాష్, కచ మల్లేష్, మ్యాకల గణేష్, కంఠం శ్రీనివాస్, రాగం శెట్టి సాయి కృష్ణ కథలాపూర్ మండల సీనియర్ నాయకులు బిజెపి నాయకులు బూత్ ప్రెసిడెంట్, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కళ నెరవేర్చిన కాంగ్రేస్ ప్రభుత్వం

**126 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల అందజేత.**

**కాంగ్రేస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు.**



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** రాష్ట్రంలో పేదల సొంతింటి కళ కాంగ్రేస్ ప్రభుత్వం నెరవేర్చిందని,సంక్షేమ పథకాల అమలులో సైతం ముందంజలో ఉందని కాంగ్రేస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. మెటుపల్లి పట్టణ,మండల,ఇబ్రహీంపట్నం మండలాలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం మంగళవారం పట్టణంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి ఇబ్రహింపట్నం మండలానికి 35, మెట్ పల్లి మండలానికి 57,మెట్ పల్లి పట్టణానికి 34 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను,ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.ఈసందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ..గత పది సంవత్సరాలుగా ఎదిరి చూస్తున్న పేదింటి కల ,ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు.ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టాలని, ఇంటి నిర్మాణాలు ఏవిధంగా జరిగితే ఆ విధంగా లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమవుతాయన్నారు.కాంగ్రేస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారిగా సంక్షేమ పథకాలు అందేలా చూడడం జరుగుతుందని,ప్రజలు ఎలాంటి అపోహలకు లోను కావద్దని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు జెట్టి లింగం,తిపిరెడ్డి అంజిరెడ్డి,మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి,ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బోర్గం రాజు,మాజీ ఎంపీపీ నేరేళ్ల దేవేందర్,యూత్ కాంగ్రేస్ పట్టణ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, నాయకులు యామ రాజయ్య,పిప్పెర రాజేష్, పూదరి నర్సాగౌడ్,చిలివేరి దిలీప్ గౌడ్,తుమ్మనపల్లి రాంప్రసాద్,బుర్ర మహేందర్,బర్ల వంశీ,గూడూరు తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మోడల్ స్కూల్ లో లెట్స్ ఎన్రీచ్ అవర్ ఇంగ్లీష్ కార్యక్రమం

**కమలాపూర్, ప్రభాత వార్త:**

తెలంగాణ మోడల్ స్కూల్ లో హన్మకొండ జిల్లా కలెక్టర్ చొరవతో మండల ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో చదివే ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్ నేర్పించుకొనేందుకు " లెట్స్ ఎన్రీచ్ అవర్ ఇంగ్లీష్" అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం 30 పని దినాలలో జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం తెలంగాణ మోడల్ స్కూల్ నందు ప్రతి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో ఇంగ్లీష్ బోధించే ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులు విద్యార్థులకు ఇంగ్లీష్ నేర్పించడంలో సహాయపడతారు. ఈ కార్యక్రమ లక్ష్యం విద్యార్థులకు ఇంగ్లీష్ భాషా నైపుణ్యాలను పెంపొందించడం, వారి భవిష్యత్తుకు సహాయ పడే విధంగా ఇంగ్లీష్ భాషా పరిజ్ఞానాన్ని అందించడం. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మెట్‌పల్లి వార్త



# సీఎం రేవంత్‌కు కోరుట్ల ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి

**బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు హన్మండ్లు యాదవ్**



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** సీఎం రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ బ్రోకర్ అంటూ... చౌకబారు విమర్శలు చేసిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ బేషరత్తుగా క్షమాపణలు చెప్పాలని బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎర్రోళ్ల హన్మండ్లు యాదవ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యామ రాజయ్య లు డిమాండ్ చేశారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు నివాసంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దశాబ్ద కాలంగా ధ్వంసమైన తెలంగాణను పునర్ నిర్మిస్తున్న సీఎం రేవంత్ రెడ్డిని ఓర్వలేకే స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఎదవ చేశారు. రేషన్ కార్డులు మొదలుకొని మరెన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ... ప్రజల కోసం అహర్నిశలు పాటుపడుతున్న సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే కనీస నైతిక హక్కు డాక్టర్ సంజయ్ కుమార్ కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఎండి రైసుద్దీన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంగు గంగాధర్, ఖాజా అజీమ్, బర్ల వంశీ, ధోనోజు వెంకటేష్, పార్టీ అధికార ప్రతినిధి కంతి హరికుమార్, గొల్ల తిరుపతి యాదవ్, మారంపల్లి శంకర్, రాజేష్, నాగరాజు, షరిఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ వై సి పథకం జిల్లాస్థాయి కమిటీ సభ్యునిగా ధోనికెల నవీన్

**మెట్ పల్లి,ప్రభాతవార్త:**



ఎన్ వై సి పథకం కింద మేరా యువభారత్ జగిత్యాల జిల్లాలో యూత్ వాలంటీర్ల ఎంపిక కోసం జిల్లా స్థాయి కమిటీ సభ్యునిగా మెట్పల్లి పట్టణానికి చెందిన ధోనికెల నవీన్ ను నియ మించినట్లు మై భారత్ ఉపసంచాలకులు దేవేంద్ర వ్యాస్ ఉత్తర్వులు జారీ చేయగా.. మంగళవారం ఉత్తర్వులు తీసుకున్నట్లు నవీన్ పేర్కొన్నారు. జిల్లాలో యువ అధికారి డివైఓ అధికారులు మై భారత్ కార్యక్రమాలు ఎన్వైసీ పథకం వాలంటీర్ల పాత్రలు, బాధ్యతల నిర్వహణ కోసం ఆయా అధికారులు ఈయన పర్యవేక్షణలో కలసి పని పనిచేయాలని, కేంద్ర భారత ప్రభుత్వం ఆయా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.తన నిమయకానికి సహకరించిన నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్, బిజెపి రాష్ట్ర నాయకులు పైడిపల్లి సత్యనారాయణ రావు,బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు లకు నవీన్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఆత్మకూర్‌లో ఇందిరమ్మ చీరల పంపిణీ

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో మహిళా సంఘాల సభ్యులకు మంగళవారం ఇందిరమ్మ చీరలను కాంగ్రేస్ నాయకులు పంపిణీ చేశారు.ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రేస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు తప్పకుండా అందుతాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ ఎస్ సి సెల్ మండల అధ్యక్షులు నేరేళ్ల శ్రీనివాస్,నాయకులు చిలివేరి దిలీప్ గౌడ్,తిపిరెడ్డి జీవన్ రెడ్డి, మగ్గిడి భూమరెడ్డి,కానకట్టు శేఖర్,కాటిపెల్లి ప్రదీప్ రెడ్డి, ఏలేటి రాకేష్,దేశవేని సత్యనారాయణ, లక్కం గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలి

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:**

మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు ఇచ్చారు. ఇందిరా మహిళా శక్తి కింద 8871 ఎస్ హెచ్ జీలకు రూ.8 కోట్ల 12 లక్షల చెక్కులను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు. ఇప్పటి వరకు మూడు విడతల్లో ఎస్ హెచ్ జీలకు వడ్డీ రుణాలు పంపిణీ చేశామని తెలిపారు. జిల్లాలోని స్వయం సహాయక మహిళా సంఘాలు 8871 (ఎస్ హెచ్ జీ)లకు దాదాపు రూ.8 కోట్ల 12 లక్షలు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యాయని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం మొదటి విడతలో 7802 ఎస్ హెచ్ జీ లకు రూ. 7 కోట్ల 40 లక్షలు, రెండో విడతలో 8552 ఎస్ హెచ్ జీ లకు రూ. 11 కోట్ల 78 లక్షల వడ్డీలేని రుణాలు పంపిణీ చేసిందని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇండ్లకు రూ. 100 కోట్ల చెల్లింపులుజిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇప్పటిదాకా రూ. 100 కోట్ల 10 లక్షల ఆర్థిక సహాయం రాష్ట్ర ప్రభుత్వం చేసిందని వెల్లడించారు. మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరలు జిల్లాలో ఇప్పటి దాకా 1,14,000 చీరలు



పంపిణీ చేశామని తెలిపారు. మిగతా మహిళలకు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. జిల్లాలో కొత్త రేషన్ కార్డులు జారీ చేసి, వారి కుటుంబ సభ్యుల పేర్లను చేర్చామని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేద ప్రజలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయాలని ప్రజాప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ పథకంలో భాగంగా 2025 ఏప్రిల్ నెల నుంచి జిల్లాలోని 1 లక్షా 94 వేల మంది లబ్ధిదారులకు ప్రతినెలా 3 వేల 696 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయడం చేస్తున్నామని వెల్లడించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్ కింద 200 యూనిట్ల అందిస్తుండగా, జిల్లాలో ఇప్పటిదాకా మొత్తం 20 లక్షల 59 వేల 816 బిల్లులు జారీ చేసి, రూ. 84 కోట్ల 80 లక్షల బిల్లులు మాఫీ చేశామని వెల్లడించారు. రాష్ట్రంలోని మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు మహాలక్ష్మి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, జిల్లాలో 3 కోట్ల 42 లక్షల జీరో టికెట్లపై మహిళలు ప్రయాణం చేయగా 131 కోట్ల 83 లక్షల రూపాయలు మహిళలకు ఆదా అయిందని విప్ వెల్లడించారు.

## క్షేత్ర స్థాయి సిబ్బందికి టీబి పరీక్షలు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండల ఆరోగ్య కేంద్రములోపని చేస్తున్న ఆశా కార్యకర్తలు, ఏ ఎన్ ఎం లు, ఎం ఎల్ హెచ్ పి, సూపర్ వైజర్ స్టాఫ్ మరియు వైద్యాధికారి కి మంగళవారం టీబి పరీక్ష నిర్వహించారు. టీబి వ్యాధి సోకిన వారితో ముఖా ముఖి కాంటాక్ట్ ఉండడం వల్ల పరీక్షలు చేశారు. ఈకార్యక్రమంలోమండల వైద్యాధికారి జీవన జ్యోతి, ఎం ఎల్ హెచ్ పి డాక్టర్లు మోనిక, రసజ్ఞ, అఖిల్ మరియు సూపర్ వైజర్ స్టాఫ్ తారా భాయ్, జవహర్ మరియు క్షేత్ర స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సంగీతం బాధ్యతలు స్వీకరన

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

: రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సంగీతం శ్రీనివాస్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో పార్టీ బలోపేతం చేయాలని సూచించారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ



చైర్మన్ నాగుల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, బ్లాక్ అధ్యక్షుడు సూర దేవరాజు , గడ్డం నరసయ్య తదితరులు పాల్గొన్నారు

## కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ



**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలములోని ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. మండలములోని పొత్తూరు, గాలిపల్లి, ముస్కానిపేట, అనంతారం, పెద్దలింగాపూర్ కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. నిర్వాహకులకు తగు సూచనలు చేశారు. ఇతర పంటలపై మొగ్గు చూపాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు పాల్గొన్నారు.

## బీసీల పై కాంగ్రెస్ కపట ప్రేమ

**గంభీరావుపేట, ప్రభాతవార్త**



:బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ కపట ప్రేమ ప్రదర్శిస్తుందని బిజెపి రాష్ట్ర నాయకులు కొక్కు దేవేందర్ యాదవ్ ఆరోపించారు. మంగళవారము గంభీరావుపేట మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ ల పై జిల్లాల వారీగా జారీ చేసిన నోటిఫికేషన్ లో బీసీలకు అన్యాయం జరిగిందన్నారు. ప్రభుత్వం జీఓ 46 ప్రకారం 50 శాతం రిజర్వేషన్లతో స్థానాలు ఖరారు చేస్తూ గేజిట్ విడుదల చేసిందని, ఇందులో ఎస్సీ, ఎస్టీ పంచాయతీ రిజర్వేషన్లు యధాతథముగా ఉండగా, బీసీ లకు 22 శాతం మాత్రమే అమలు చేస్తుండడం బీసీ లకు అన్యాయం జరుగుతుందన్నారు. బీసీలకు 42శ్నాత ఇస్తామన్నా కాంగ్రెస్ ప్రభుత్వం 22 శాతం మాత్రమే ఇచ్చి పబ్బం గడుపుకుంటుందని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీ సీ లకు సమూచిత స్థానం కల్పించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బీసీ ల పై మాయమాటలు చెప్పి మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. బీసీలకు 42 శాతం అమలు చేయకుంటే బీసీ లు చూస్తూ ఊరుకోరని రాష్ట్రవ్యాప్తంగా బీసీ లంతా ఏకమై రాజ్యాధికారం కోసం ఉద్యమిస్తారని పేర్కొన్నారు.

## పి.హెచ్.సి ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి రికార్డులను ఆయన పరిశీలించారు. ఎన్సిడి క్లినిక్ లో రిజిస్టర్ లను పరిశీలించి బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులకు ఎలాంటి మందులు ఇస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చిన పేషంట్లను, రోగులకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే మందులను తీసుకొని లబ్ధి పొందాలని అన్నారు. ఫార్మసీ స్టోర్స్ లో సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందుల నిల్వలను పరిశీలించారు. పిల్లల వ్యాధి నిరోధక టీకాలు నిల్వ ఉంచే ఐఎల్ఆర్ ను, దాని రోజువారి టెంపరేచర్ రికార్డులను పరిశీలించారు. ఐఈసి బోర్డును పరిశీలిస్తూ దానిపై ప్రదర్శించిన అధిక రక్తపోటు, షుగర్ వ్యాధి మందులకు సంబంధించిన వివరాల స్పెసిమెన్ లను పరిశీలించారు. ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులలో మహిళల రీస్క్రీనింగ్ 100 శాతం పూర్తి చేయాలన్నారు. రెఫెరల్ కేసులను ఫాలోఅప్ చేస్తూ వారికి అవగాహన కలిగించాలన్నారు. ప్రసూతి గది పరిశుభ్రతలను పరిశీలించి అందులో ఉండాల్సిన అత్యవసర మందులను పరిశీలించి సిజేరియన్ కానుపు చేయించుకోవడం వల్ల కలిగే సమస్యలను వివరించి సాధారణ డెలివరీల కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరిగేటట్లుగా గర్భవతులను, వారి కుటుంబ సభ్యులను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ చందు, డాక్టర్ తులసీదాస్, సిబ్బంది పాల్గొన్నారు.




## వసతి గృహ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలంలోని గాలిపెల్లి గ్రామములో ఉన్న బీసీ మరియు ఇల్లంతకుంటలోఉన్న ఎస్ సి వసతి గృహ విద్యార్థిని విద్యార్థులకు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మంగళవారం దుప్పట్లు అందించారు. కేటీఆర్ గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా అందించామన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కనీస వసతులు కల్పించడం లేదని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థుల చదువు ఎలా కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోజడ్పీ వైస్ చైర్మన్ వేణు, మండల అధ్యక్షులు పల్లె నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ ల అవకతవకలపై పునః సమీక్షించాలి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



ఇల్లంతకుంట మండలంలోఅధికారులు కేటాయించిన స్థానిక రిజర్వేషన్ లు తప్పుల తడకగా ఉన్నాయని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ వేణు విమర్శించారు. మంగళవారం ఆయన మండల కేంద్రములో మాట్లాడుతూ వెంకట్రావుపల్లి గ్రామంలో 80శాతం బీసీ జనాభా ఉన్నప్పటికీ రాజకీయ పలుకుబడితో కొందరు కుట్రపూరితంగా వ్యవహరించి ఒక్క వార్డులో కూడా బీసీలకు ప్రాతినిధ్యం లేకుండా చేశారని పేర్కొన్నారు. అదే విధంగా తిప్పాపూర్ గ్రామంలో కూడా బీసీ జనాభా ఎక్కువ ఉన్న కూడా ఒక్క వార్డు కూడా కేటాయించక పోవడం వెనుక కుట్ర దాగి ఉందన్నారు. అధికారుల తప్పిదమా, రాజకీయ నాయకుల స్వలాభం కోసం చేసిన పని అని, ఈ అంశంపై అధికారులు సమీక్షించి తప్పుల తడకన ఉన్న రిజర్వేషన్లు సవరించి కొత్త గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయాలన్నారు. జిల్లా కలెక్టర్, ఆర్డీవో బీసీలకు జరుగుతున్నటువంటి అన్యాయంపై సమీక్ష చేయాలనీ కోరారు. ఈ సమావేశంలోఇల్లంతకుంట మాజీ ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య, కునబోయిన రఘు, ఎండి సాదుల్, కొట్టే వెంకన్న, అంతగిరి భాస్కర్, ఎండి సలీం, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విచారణ అధికారికి ఆధారాలు సమర్పణ

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



ఇల్లంతకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సభ్యులు మంగళవారం విచారణ అధికారి అసిస్టెంట్ రిజిస్ట్రార్ లచ్చయ్య కు తమ వద్ద ఉన్న ఆధాం ాలను అందించినట్లు తెలిపారు. ఇల్లంతకుంట ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్ల కొనుగోలు సెంటర్లకు సంబంధించి సహకార సంఘమున ుకు వచ్చిన కమిషన్ లో 95 లక్షల రూపాయలకు పైగా గన్ని సంచుల నష్టం కింద కోత విధించినట్లు పేర్కొనగా దానిపై జిల్లా సహకార అధికారికి గతములో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై విచారణ అధికారి మంగళవారం ఇల్లంతకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సంఘ డైరెక్టర్లు గన్నారం వసంత నర్సయ్య, చల్లా నవీన్ కుమార్ మరియు మాజీ డైరెక్టర్ నాయని నవీన్ కుమార్ తమ వాంగ్మూలాన్ని ఆధారాలను విచారణ అధికారికి సమర్పించినట్లు పేర్కొన్నారు.

# మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే  ప్రభుత్వ లక్ష్యం
- మహిళల  అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుంది
- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటిశ్వరులను చేసే దిశగా అడుగులు వేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల కలెక్టరేట్  సమావేశం మందిరంలో నిర్వహించిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం ప్రారంభానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జగిత్యాల జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మరియు సెర్ప్ ఆద్వర్యంలో జగిత్యాల నియోజకవర్గంలో 2434 స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 2 కోట్ల 12 లక్షలు వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని చెక్కును పంపిణీ చేశారు.ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కు ముందు, స్వాతంత్ర్యం తర్వాత ఇందిరమ్మ కుటుంబం చేసిన త్యాగం, పాలన విధానం వెల కట్టలేనిది అని అన్నారు. దేశంలో తొలి మహిళ ప్రధానిగా, ఉక్కు మహిళగా స్వర్గీయ  ఇందిరమ్మ ఖ్యాతి గడించిందన్నారు. ఇందిరమ్మ పాలనలో గరిబీ హఠావో, బ్యాంకుల జాతీయీకరణ లాంటి ప్రజా ఉపయోగ విధానాలు, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశ అభివృద్ధికి బాటలు వేశారన్నారు.  మహిళాభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వివరించారు. స్థానిక ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ముందుకు వచ్చిందని, ఎన్నికల తర్వాత గ్రామాల అభివృద్ధి కి నిధుల వరద ప్రారంభం అవుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం రు. 5 లక్షలు అందిస్తుందన్నారు. లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని, అధికారులు బిల్లులు తొందరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక, సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుండే రాష్ట్రంలో పండగ వాతావరణం ఏర్పడిందన్నారు. అప్పటి నుండి మొదలు నేడు ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ తో పండగ కళ రెట్టింపు అయ్యిందని తెలిపారు.మహిళలకు అందిస్తున్నా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)రాజ గౌడ్ మాట్లాడుతూరాష్ట్రంలో మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటుందని మహిళలకు పెట్రోల్ బంక్ ల ఏర్పాటు, ఆర్టీసీ బస్సు లు, సోలార్ ప్లాంట్, స్కూల్ యూనిఫామ్ లు, మహిళా సంఘాలకు అప్పగించడం జరిగిందని తెలిపారు.వడ్డీలేని రుణాల పంపిణీ పై మహిళలందరికి అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ రఘువరన్, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా, మండల, గ్రామ సమాఖ్య సభ్యులు, సెర్ప్ సిబ్బంది మరియు తదితరులు  పాల్గొన్నారు.

## విత్తన చట్టం-2025పై రైతుల స్పందనలు

### -పంట వ్యర్థాల నిర్వహణపై అధికారుల సూచనలు

### -కొడిమ్యాల రైతు నేస్తం కార్యక్రమాల్లో విస్తృత చర్చలు



**కొడిమ్యాల, ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని పూడూరు, కొడిమ్యాల, తిర్మలాపూర్ రైతు వేదికల్లో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించారు. నూతన విత్తన చట్టం బిల్లు 2025, పంట వ్యర్థాలు కాల్చడం వల్ల కలిగే నష్టం, పంట అవశేషాల వినియోగంపై శాస్త్రవేత్తలు రైతులకు సమగ్రంగా అవగాహన కల్పించారు. కొడిమ్యాల రైతు వేదికలో జరిగిన సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్, జిల్లా ఉద్యానాధికారి జి. శ్యామ్ ప్రసాద్ పాల్గొని నూతన చట్టంలోని మార్పులను వివరించారు. అనంతరం రైతుల అభిప్రాయాలను సేకరించగా సందర్భంగా డబ్బు జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ విత్తన నష్టం జరిగినప్పుడు నష్టపరిహారం జిల్లా స్థాయిలోనే రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని, రైతు స్థాయిలో విత్తనోత్పత్తి జరిగే సందర్భాల్లో మార్కెటింగ్ వివాదాల పరిష్కారం నూతన చట్టంలో చేర్చాలని కోరారు. అనంతరం అధికారులు కొండాపూర్ గ్రామంలోని నూనె రాములు పొలాన్ని సందర్శించి పంట అవశేషాలు కాల్చడం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతినడం, పోషకాలు తగ్గిపోవడం వంటి సమస్యలను వివరించారు. పంట వ్యర్థాలను కాల్చకుండా కలియదున్ని మట్టికి పోషకాలు చేరేలా చేయాలని, వ్యవసాయ భూముల్లో నీరు నిల్వ కాకుండా మురుగు బెట్టి నీటిని బయటకు పంపించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి, ఏఈఓలు శ్రీలత, రాజేష్, గ్రీష్మ, మాజీ ఎంపిటిసి డబ్బు జగన్మోహన్ రెడ్డి, అభ్యుదయ రైతు వెలుముల రామ్ రెడ్డి, హెచ్ఈఓ అనిల్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ లను మర్యాదపూర్వక కలసిన

## టాక్సీ డ్రైవర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త**



జగిత్యాల పట్టణ కేంద్రంలో టాక్సీ డ్రైవర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నుకున్న సందర్భంగా జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారిని మరియు మాజీ ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి గారిని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నందయ్య గారిని మర్యాదపూర్వకంగా కలిశారు, నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు సంజయ్ కుమార్, జీవన్ రెడ్డి, నందయ్య శుభాకాంక్షలు తెలిపారు టాక్సీ డ్రైవర్లకు అండగా ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సురుగు వెంకటేష్. రమేష్. తిరుపతి రఫీ. జోసఫ్. రాము. బెంజి. భాస్కర్. సాయి. హరీష్. తరుణ్. రాజు. సాయి. నగేష్. ప్రవీణ్. సునీల్ పాల్గొన్నారు

## ఎంపీడీవో కార్యాలయ సూపరిండెంట్‌గా గంగాధర్

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ ప్రజా పరిషత్ కార్యాలయ పర్యవేక్షకులుగా  చౌడా రపు గంగా ధర్ మంగళవారం రోజున పదవి భాద్యతలు స్వీకరించారు.గతంలో సారంగాపూర్ ఎంపీడీవో గా విధులు నిర్వహించారు.


## ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలో పాల్గొన్న మాజీ మంత్రి

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ కన్నాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నూతన అధ్యక్షులు నందయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి  మాట్లాడుతూ గ్రామానికి ప్రభుత్వ పరంగా రావలసిన సదుపాయాలు సంక్షేమ కార్యక్రమాలు ప్రధానంగా ఇందిరమ్మ మంజూరి అర్హత ప్రాతిపదికన మంజూరు చేయడం జరుగుతుంది తెలిపారు.

# జగిత్యాల వార్త



## కోర్టును సందర్శించిన శ్రీ చైతన్య విద్యార్థులు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త**



జగిత్యాల పట్టణంలో ని శ్రీ చైతన్య టెక్నో కర్క్యులం పాఠశాల విద్యార్థులు సోషల్ సబ్జెక్టులో భాగంగా మంగళవారం జగిత్యాల లో ని కోర్టు ను సందర్శించారు. జిల్లా న్యాయస్థానాన్ని సందర్శించడమే కాకుండా న్యాయమూర్తి మరియు లాయర్లతో మాట్లాడి కోర్టు గురించి అవగాహన చేసుకున్నారు. పాఠ్యాంశాలలో బోధన విధానం ద్వారా కన్నా వారికి ప్రత్యక్షంగా చూపించడం  వలన సులభంగా వారికి అర్థమయ్యే అవకాశం ఉందని పాఠశాల ప్రిన్సిపాల్ టీ. సచిన్ తెలిపారు, ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సారిక, డీన్ నిరోష సంబంధిత సబ్జెక్ట్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### సీఎం సహాయనిధి,కళ్యాణ లక్ష్మి

## చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం రోజున



ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా జగిత్యాల మండలం గ్రామాలకు చెందిన పదమూడు మంది మహిళలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు అనంతరం అరువైతోమిది మందికి మంజూరైన అరువైతోమిది లక్షల రూపాయల కళ్యాణ లక్ష్మీ  ్మ చెక్కులు,యాభై మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన పదమూడు లక్షల రూపాయలు విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసి,అర్బన్ మండలానికి చెందిన ఇరవైఒక్క మంది ఆడబిడ్డలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేసి,తొమ్మిది మంది ఆడబిడ్డలకు మంజూరైన తొమ్మిది లక్షల రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మీ  ్మ చెక్కులు,ఏడుగురు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రెండు లక్షల రూపాయలు విలువగల చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రామ్మోహన్, ఎంపీడీవోలు రమాదేవి,విజయ లక్ష్మి  ్మ,ఎంపీఓ వాసవి,అర్బన్, రూరల్ మండల తాజా మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు మహిళలు యువకులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజేంగి నందయ్య

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**జగిత్యాల మండలం రూరల్ పొలాస గ్రామంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజేంగి నందయ్య పాల్గొని మహిళలకు చీరలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలోగ్రామ పంచాయతీ అధికారులు,ముఖ్య నాయకులు,మహిళ సంఘాల అధికారులు పాల్గొన్నారు.



# విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి

## రూరల్ ఏసీపీ కార్యాలయం తనిఖీలో సీపీ గౌష్ ఆలం ఆదేశాలు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

గంజాయి రవాణా, అక్రమ ఇసుక, పీడీఎస్ బియ్యం తరలింపు, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని సిపి గౌష్ ఆలం అధికారులను ఆదేశించారు. మంగళవారం కరీంనగర్ రూరల్ డివిజన్ ఏసీపీ కార్యాలయాన్ని సీపీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని శాంతి భద్రతలు, క్రైమ్ రేటుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను, వాటికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. దర్యాప్తును వేగవంతం చేసి, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అలాగే పెండింగ్ వారెంట్లను వెంటనే అమలు చేయాలన్నారు. ప్రజలకు పోలీసుల రక్షణ ఉందనే భరోసా కల్పించేలా ఖివిజిబుల్ పోలీసింగ్‌ఖిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలన్నారు. ప్రతి నెలా వారి తాజా సమాచారాన్ని సేకరించి నమోదు చేసుకోవాలని సూచించారు.



తరచుగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను ఖిబ్లాక్ స్పాట్స్‌ఖిగా గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల బారిన ప్రజలు పడకుండా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయ కుమార్, ఇన్‌స్పెక్టర్లు నిరంజన్ రెడ్డి (కరీంనగర్ రూరల్), సదన్ కుమార్ (తిమ్మాపూర్), బిల్లా కోటేశ్వర్ (కొత్తపల్లి), ప్రదీప్ కుమార్ (చొప్పదండి) ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీలను రాజకీయ సమాధి చేయడానికి ప్రభుత్వం

## కుట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగు సంపద గౌడ్

మానకొండూర్, ప్రభాతవార్త:



బీసీలను రాజకీయ సమాధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగు సంపత్ గౌడ్ అన్నారు . మంగళవారం మానకొండూరు మండల కేంద్రంలోని కరీంనగర్ వరంగల్ ప్రధాన జాతీయ రహదారిపై బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. ఈ సందర్భంగా రంగు సంపత్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మండల కేంద్రంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసినట్టు తెలిపారు. బీసీ లను రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగా వాడుకుంటూ రాజకీయ సామాజిక ఆర్థిక విద్యా ఉద్యోగ రంగాలకు దూరం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్ ను తెరపైకి తెచ్చి బీసీ లతో చెలగాటం ఆడుతున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ లోని బీసీ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి తో మాట్లాడి అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకు వెళ్లి పార్లమెంట్ ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీతో 42!! రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్ లో ప్రవేశపెట్టాలి అని లేదంటే కాంగ్రెస్ పార్టీ బీసీ ద్రోహిగా చరిత్రలో నిలిచిపోతుందన్నారు . కనీసం పార్టీ గుర్తు కూడా లేని సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ పరంగా రిజర్వేషన్లను కలిపిస్తామని చెప్పడం సిగ్గుచేటన్నారు. 42 రిజర్వేషన్లు అమలయ్యాకే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల సురేందర్ , శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీర్ల దిలీప్ కుమార్, మానకొండూర్ గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర సత్యం గౌడ్, మొగిలిపాక ఆంజనేయులు గౌడ్, నల్లగొండ వినయ్ గౌడ్, రంగు శ్రవణ్, నాంపల్లి భాను ప్రకాష్ ,ఇజ్జగిరి రాజు, పప్పు అనిల్, బూమరాజు శ్రీనివాస్, పొలవేని సంపత్ , బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## -మార్కెట్ చైర్మన్ ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి

మానకొండూర్, ప్రభాతవార్త:

మహిళ సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మానకొండూరు మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెల యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి అన్నారు. మంగళవారం మానాకొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. ఇందిరమ్మ చీరలను మండలంలో 15600 మంది మహిళలకు అందించడం జరిగిందని తెలిపారు. మూడవ దశలో వడ్డీ లేని రుణాలను 1175 మహిళా సంఘాలకు గాను ఒక కోటి 25 లక్షల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి మార్కెట్ చైర్మన్ పులి కృష్ణ, ఇల్లంతకుంట వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్ , డిప్యూటీ సీఈవో పవన్ కుమార్, ఎంపీడీవో వరలక్ష్మి, డిపిఎం సుధారాణి, ఏపీఎంలు రాజేందర్ ,భార్గవ్, పరశురాములు ,శ్రీనివాస్, లత, వాణిశ్రీ, జిల్లా సమైక్య అధ్యక్షురాలు మందాడి సబిత, సీసీలు మురళి, జ్యోతి, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# మోగిన స్థానిక ఎన్నికల నగారా

## -అమల్లోకి వచ్చిన కోడ్ -రెండు గ్రామాలు మినహా

కరీంనగర్,ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికలకు లైన్ క్లియర్ అయ్యింది. రాష్ట్రవ్యాప్తంగా 3 విడతల్లో సర్పంచ్ ఎన్నికలు జరుగుతాయని రాష్ట్ర ఎన్నికల సంఘం మంగళవారం ప్రకటన విడుదల చేసింది. డిసెంబర్ నెలలో 11,14,17 తేదీలలో ఎన్నికలు జరగనున్నాయి. అదే రోజు సాయంత్రం ఎన్నికల ఫలితాలు ఎన్నికల అధికారులు వెల్లడించనున్నారు. కరీంనగర్ జిల్లాలో 316 గ్రామపంచాయతీల్లో 2946 వార్డు సభ్యుల ఎన్నికలు జరగనున్నాయి. వాటిలో తొలివిడతలో కరీంనగర్ రూరల్,కొత్తపల్లి, చొప్పదండి, రామడుగు,గంగాధర మండలాల పరిధిలో ఎన్నికలు జరుగనున్నాయి. రెండో విడతలో మానకొండూరు, తిమ్మాపూర్,చిగురుమామిడి,గన్నేరువరం, శంకరపట్నం అదేవిదంగా మూడో విడతలో హుజురబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట,వీణవంక, సైదాపూర్ మండలాల పరిధిలో ఎన్నికలు జరుగనున్నాయి. ఎన్నికల నిర్వహణ కోసం 2946 పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా అధికారులు ప్రకటించారు. కోర్టు ఆదేశాల మేరకు జిల్లాలోనీ వి.సైదాపూర్ మండలంలోని 2 గ్రామపంచాయతీలకు ప్రస్తుతం ఎన్నికలు నిర్వహించడం లేదని అధికారులు ప్రకటించారు.

# స్థానిక సమరానికి సిద్ధం కావాలి

## పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ యంత్రాంగం పూర్తి సంసిద్ధంగా ఉండాలని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశించారు. మంగళవారం కమిషనరేట్ పరిధిలోని పోలీస్ అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎన్నికల సన్నద్ధత, శాంతిభద్రతల పరిరక్షణపై పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా జరిగేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల దృష్ట్యా ఎక్కడైనా చిన్న సమస్య తలెత్తినా వెంటనే స్పందించి, తక్షణమే చర్యలు తీసుకోవాలి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఎన్నికలను విజయవంతం చేసేందుకు ప్రతి అధికారి బాధ్యతయుతంగా పని చేయాలని సిపి గౌష్ ఆలం సూచించారు.

కరీంనగర్ వార్త

# విద్యార్థుల్లో భరోసా కోసమే స్నేహిత 2

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



మండల కేంద్రం లోని తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాల, మానకొండూర్ బాలుర పాఠశాల లో మంగళవారం ప్రిన్సిపాల్ డాక్టర్ పిడిశెట్టి సంపత్ ఆధ్వర్యంలో స్నేహిత ఫేస్ 2 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీలత. సీడీపీఓ , డాక్టర్. జవేరియా అమ్రోస్, అర్చన, ఏఈఓ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు ధైర్యం, భరోసా నింపేందుకు స్నేహిత కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి పాఠశాలలో రక్షణ, భద్రత, బాలబాలికల చట్టాలపై స్నేహిత కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించి వారిలో ధైర్యం, భరోసా నింపడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ కూడా చాల అవసరమని తెలిపారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని వాటి వలన ఎదురయ్యే సమస్యలను విద్యార్థులకు వివరించారు. సామజిక మాధ్యమాల్లో ఎదురయ్యే వేధింపులు,మోసాల గురించి అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో రమేష్ ,డీసీపీఓ, సంపత్, కోఆర్డినేటర్, విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మన్నెంపల్లిలో ఇందిరమ్మ చీరల పంపిణి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



మండలంలోని మన్నెంపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం మానకొండూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు ఇంద్ర మహిళా శక్తి చీరల పంపిణీ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి మహిళ స్వయం సహాయక సంఘం మహిళలకు అక్కాచెల్లెళ్లకు రేవంతన కానుక ప్రతి మహిళకు చీరల పంపిణీ చేయడం జరిగింది మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అధికారులు అందరూ కలిసి ఇందిర మహిళా శక్తి చీరలను మహిళలకు అందజేయడం జరిగింది.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా మహిళా మణులకు అక్కాచెల్లెళ్లకు మీ రేవంతన్న కాను!!అని "మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి సందర్భంగా చీరల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్నాయకులు రావుల శ్రీనివాస్ గౌడ్, ఎస్ ఎల్ గౌడ్,శ్రీనివాస్ నాయి, పొట్ట శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి,కాంగ్రెస్ నాయకులు , ఐకేపీ సీసీ,సిఏలు మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉక్కు మనిషికి ఘనంగా నివాళి

## 150 వసంతాల యూనిటి మార్చ్..
## ప్రారంభించిన ఏసిపి మాధవి..




**జమ్మికుంటప్రుజురాబాద్, ప్రభాతవార్త:** భారతదేశ ఉక్కుమనిషి సర్దార్ వలబాయ్ పటేల్ కృషి వల్లనే ఈరోజు అఖండ భారతదేశం ఐకమత్యంగా ఉన్నదని, ఆ మహానీయుని స్ఫూర్తిగా వందేమాతర గీతం 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో కరీంనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, హుజురాబాద్ సబ్ డివిజన్ అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ వి మాధవిలు ముఖ్య అతిథులుగా హాజరై ఎసిపి మాధవి చేతుల మీదుగా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడ మంత్రిత్వ శాఖ మై భారత్ కార్యక్రమంలో భాగంగా ఈ ఉత్సవాన్ని చేపట్టారు. ర్యాలీ అనంతరం జిల్లా బిజెపి అధ్యక్షుడు కృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశ ఐక్యత కోసం కేంద్ర ప్రభుత్వం ఈ ఐక్యత ర్యాలీ నిర్వహిస్తుందని, ఆనాడు దేశ ఐక్యత కోసం 562 సంస్థానాలను దేశంలో విలీనం చేసిన ఉక్కుమనిషి సర్దార్ వలబాయ్ పటేల్ అని కృష్ణారెడ్డి కొనియాడారు. ఎసిపి వి మాధవి మాట్లాడుతూ సర్దార్ వలబాయ్ పటేల్‌తో పాటు మహానీయుని జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకుని స్ఫూర్తి పొందాలని ఆమె యువతకు పిలుపునిచ్చారు. సర్దార్ వలబాయ్ పటేల్ భారతదేశ ఐక్యతకు ఆయన చేసిన



కృషిని, సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ ఆఫీసర్ మై భారత్ పక్షాన యం వెంకటరాంబాబు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోది పిలుపు మేరకు దేశంలోని ప్రతి జిల్లాలో పాదయాత్రలు చేపడుతున్నామన్నారు. సర్దార్ పటేల్ స్వాతంత్ర్య సమరయోదుడిగానే కాకుండా స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత దేశంలోని సంస్థానాలను భారతదేశంలో విలీనం కావడానికి గట్టి కృషి చేసి సఫలడైనాడని, రజకార్ల పాలన నుండి తెలంగాణ ప్రాంతాన్ని ఆనాడు సర్దార్ కృషి వల్లనే దేశంలో విలీనమైందన్నారు. ప్రతి పౌరుడు ఒక ఉన్నతమైన లక్ష్యంతో కష్టపడితే ఉన్నత స్థితికి చేరుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, స్థానిక ప్రాంత బిజెపి నాయకులు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొనగా, ఒగ్గు డోలు కళాకారుల బృందం మోత్కులగూడెం చౌరస్తా వరకు మేళాతాళాలు వాయించి, పట్టణ ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నారు. దారి పొడవున విద్యార్థినీ, విద్యార్థులు దేశభక్తి నినాదాలు చేస్తూ, ప్లేకార్డులు ప్రదర్శనలు చేస్తూ పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ, పట్టణ బిజెపి అధ్యక్షులు కొలకాని రాజు, ఓబిసి జిల్లా మోర్చా ప్రదాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్‌రావు, హుజురాబాద్ మండల అధ్యక్షులు తూర్పాటి రాజు, బి రవీందర్ మై భారత్ ప్రొగ్రాం అధికారి, పి శ్రీనివాస్, మాడ వెంకట రెడ్డి జిల్లా కో కన్వీనర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రమేష్, సంతోష్, జమ్మికుంట పట్టణ, మండలాలకు చెందిన బూత్ అధ్యక్షులు, కార్యదర్శులు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి అధికారులు, ఎన్‌సిసి విద్యార్థులు, డిగ్రీ, ఇంటర్మీడియట్ కళాశాలల విద్యార్థులు సుమారు ఎనిమిది వందల మందికిపైగా పాదయాత్రలో పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో.. స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని మూడు కోట్ల 83లక్షల రుణాలు మంజూరు..

## ఒడితల ప్రణవ్

**జమ్మికుంటప్రుజురాబాద్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలోని మహిళ సంక్షేమానికి మహిళల సాధికారతే లక్ష్యంగా స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహిస్తూ వారికి పెద్దపీట వేస్తుందని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌బాబు అన్నారు. అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గానికి మూడు కోట్ల 83లక్షల వడ్డీలేని రుణాల నిధుల విడుదల చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలోని 3952 స్వయం సంఘాలకు ఈ నిధులు వర్తిస్తాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి మహిళల అభివృద్ధికి మరింత అధికా ప్రాధాన్యతనిస్తూ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. రాష్ట్రంలో కోటి మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకుందన్నారు. వారికి గృహాలక్ష్మి, మహాలక్ష్మి లాంటి అనేక పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. వడ్డీలేని రుణాల నిధులు మంజూరుతో మహిళలకు మరింత చేయుతనిచ్చినట్లుయిందని ప్రణవ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అండగా నిలిచి, నిధుల మంజూరు




ద్వారా గ్రామీణ, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూ మహిళలను తమ వ్యాపారాలను మరింత అభివృద్ధి చేసుకునేందుకు స్వయం ఉపాధి కార్యక్రమాలను ప్రోత్సహిస్తుందన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని అన్ని మహిళ గ్రూప్‌లకు న్యాయం జరిగేల కృషి చేస్తానని, రానున్న రోజుల్లో మరిన్ని నిధులకు కృషి చేస్తానని నియోజకవర్గంలోని మహిళ సంఘాలకు ఒడితల ప్రణవ్ హామీ ఇచ్చారు.

# మహిళల అభివృద్దే దేశం అభివృద్ధి

## -- ఆర్డీవో

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** మహిళలు అభివృద్ధి చెందితేనే



కుటుంబం, దేశం అభివృద్ధి చెందుతుందని హుజురాబాద్ ఆర్డీవో ఎస్. రమేష్ బాబు అన్నారు. మంగళవారం హుజురాబాద్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మహిళా సంఘాల సభ్యురాళ్లకు చీరల పంపిణీ, వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల సభ్యురాళ్లకు చీరలను అందిస్తుందని, అలాగే వారి అభివృద్ధి కోసం వడ్డీ లేని రుణాలను అందిస్తుందని అన్నారు. వడ్డీ లేని రుణాలు తీసుకున్న మహిళలు వారి కుటుంబాన్ని కోసం వాటిని ఖర్చు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 3,952 లబ్ధిదారులకు 3 కోట్ల 83 లక్షల వడ్డీలేని రుణాల చెక్కును స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ తహాశీల్దార్ జక్కని నరేందర్, ఎంపీడీవో తూర్పాటి సునీత, డిఆర్డీఏ ఏపీఎం జ్యోతి, పద్మావతి, కరుణాకర్, శ్రీనివాస్, మండల సమాఖ్య కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.




# మోడల్ చెరువు, గంగనకుంట సుందరీకరణకు శ్రీకారం

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**




హుజురాబాద్ పట్టణానికి ఆనుకుని ఉన్న చారిత్రక మోడల్ చెరువును ప్రజలు సేదతీరేందుకు, ఆహ్లాదానికి అనువుగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ కమీషనర్ కే. సమ్మయ్య ప్రత్యేక చొరవతో సుందరీకరణ పనులు మొదలయ్యాయి. ఈ కార్యక్రమం పూర్తయితే హుజురాబాద్ పట్టణానికి సరికొత్త శోభ రానుంది. అంతేకాకుండా పట్టణ వాసులకు విశ్రాంతి తీసుకునేందుకు ఒక ముఖ్యమైన మైలురాయిగా మారనుంది. చెరువు సుందరీకరణ కోసం 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి మంజూరైన మూడు లక్షల రూపాయల వ్యయంతో ఈ పనులు నిర్వహిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా చెరువు కట్టపై విస్తరించి, నడవడానికి ఇబ్బంది కలిగించిన సర్కార్ తుమ్మ చెట్లను తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం సర్కార్ తుమ్మ చెట్లను తొలగించి చెరువు కట్టను చదును చేసే పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ పనులు పూర్తయిన తర్వాత కట్ట చుట్టూ పచ్చదనాన్ని పెంచేందుకు మొక్కలు నాటి, వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. తద్వారా మోడల్ చెరువును ప్రజల విశ్రాంతికి, ఉల్లాసానికి అద్భుతమైన వేదికగా తీర్చిదిద్దనున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ కే. సమ్మయ్య మాట్లాడుతూ పట్టణ ప్రజలకు నాణ్యమైన జీవనం అందించాలనే లక్ష్యంతో మున్సిపాలిటి ముందుకు సాగుతోంది. మోడల్ చెరువు కట్టపై సర్కార్ తుమ్మ చెట్లు అధికంగా ఉండటం వల్ల పట్టణవాసులు ఉదయం, సాయంత్రం వేళల్లో కూడా అటువైపు నడిచేందుకు ఇబ్బంది పడేవారు. ముఖ్యంగా మార్నింగ్ వాక్ చేసేవారికి ఇది పెద్ద సమస్యగా ఉండేదని వివరించారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని, నిధులు మంజూరు కాగానే వెంటనే పనులు ప్రారంభించామని తెలిపారు. ఈ సుందరీకరణ పనుల ద్వారా మోడల్ చెరువును పట్టణ ప్రజల ఉల్లాసానికి, సేదదీరేందుకు అద్భుతమైన ల్యాండ్ మార్క్ చెరువుగా తయారు చేయనున్నాం. పనులు పూర్తయితే పట్టణ ప్రజలు ఇక్కడి ప్రశాంత వాతావరణంలో సేదతీరి, స్వచ్ఛమైన గాలిని పీల్చుకోవడానికి వీలవుతుంది అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య చొరవతో చేపట్టిన ఈ పట్టణ సుందరీకరణ కార్యక్రమంపై హుజురాబాద్ పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాలుగా ఉన్న ఈ సమస్యను పరిష్కరించి చెరువును కొత్త రూపంలోకి తీసుకురావడం పై కమీషనర్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. పట్టణ సుందరీకరణలో భాగంగా చేపడుతున్న ఈ కార్యక్రమం హుజురాబాద్ పట్టణానికి కొత్త శోభను పర్యావరణపరంగా స్వచ్ఛతను తీసుకురానుంది అనడంలో సందేహం లేదు.

# డాక్టర్ ను విధుల నుండి తొలగించిన కలెక్టర్

**జమ్మికుంటప్రుజురాబాద్, ప్రభాత వార్త:** తన విధుల పట్ల నిర్లక్ష్యం వహించి ఒక గర్భిణీ స్త్రీ మృతికి కారణమైన హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో పని చేస్తున్న డాక్టర్ నందితా రెడ్డిని విధుల నుండి తొలగిస్తూ కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వెంకటరమణ ఉత్తర్వులు జారీ చేశారు. కొన్ని నెలల క్రితం హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి సైదాపూర్ మండలం గొడిశాలకు చెందిన గర్భిణీ స్త్రీ ప్రసవం కోసం రాగా అప్పుడు విధులు నిర్వహిస్తున్న నందితా రెడ్డి నిర్లక్ష్యం వహించడంతో ఆమె మూడు రోజుల తర్వాత మృతి చెందింది. బంధువులు ఈ విషయం పై కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా అధికారులు విచారణ జరిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు డిఎం అండ్ హెచ్ ఓ ఆమెను విధులను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# పెండింగ్ ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తులు డిసెంబర్ 31 లోపు సమర్పించాలి

**-అర్హులైన ప్రతి విద్యార్థి దరఖాస్తు చేసుకునేలా చర్యలు**

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లాలో పెండింగ్ ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తులు డిసెంబర్ 31 లోపు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం పెండింగ్ ఎస్సీ విద్యార్థుల ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తులపై సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో హస్టల్ వెల్ఫేర్ అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యా సంస్థల్లో 5 నుంచి 10వ తరగతి చదివే ఎస్సీ విద్యార్థులకు, ప్రైవేట్ పాఠశాలలో 9 నుంచి 10వ తరగతి చదివే ఎస్సీ విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ ప్రభుత్వం అందిస్తుందని, అర్హులైన ప్రతి ఎస్సీ విద్యార్థికి ఈ స్కాలర్ షిప్ చేరే విధంగా దరఖాస్తులు సమర్పించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 5 నుంచి ఎనిమిదవ తరగతి చదివే ఎస్సీ బాలికలకు సంవత్సరానికి 1500 రూపాయలు, బాలురకు సంవత్సరానికి 1000 రూపాయలు, 9, 10వ తరగతి చదివే బాల బాలికలకు సంవత్సరానికి 3500 రూపాయల స్కాలర్‌షిప్ అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థుల ప్రీ మెట్రిక్, దరఖాస్తుల ను పూర్తి స్థాయిలో వెంటనే డిసెంబర్ 31 లోపు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల హెడ్మాస్టర్ల తో సమన్వయం చేసుకుంటూ ఎస్సీ విద్యార్థుల్లో పెండింగ్ స్కాలర్ షిప్ దరఖాస్తులు సమర్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, అందుబాటులో ఉన్న బృందాలుగా విభజిస్తూ వెంటనే దరఖాస్తులు సమర్పించేలా చూడాలని తెలిపారు. పాఠశాలల్లో స్కాలర్‌షిప్ దరఖాస్తు చేసుకోని ఎస్సీ విద్యార్థులకు వెంటనే సమాచారం అందించి ఈ రోజు వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకునే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థలలో చివరి విద్యార్థి వరకు స్కాలర్‌షిప్ దరఖాస్తు బయోమెట్రిక్ ఆథాంటికేషన్ పూర్తి చేసుకొని హార్డ్ కాపీలను ఎస్సీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. సకాలంలో స్కాలర్‌షిప్ దరఖాస్తు చేసుకోని పక్షంలో నష్టపోవాల్సి ఉంటుందని, దీని పరిగణలోకి తీసుకొని అత్యంత ప్రాధాన్యత క్రమంలో ఈ పని పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రవీందర్, హెచ్‌డబ్ల్యూఓలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా సింగరేణి బొగ్గు గనులపై నిరసన సెగ

**-నల్లబ్యాడ్జీలతో నాయకుల, కార్మికుల నిరసన**

**-లేబర్ కోడ్‌ల ప్రతుల దహనం**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను కుదించి 4 లేబర్ కోడ్‌లుగా మార్చాలని చూస్తుందని నిరిసిస్తూ లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా సింగరేణి బొగ్గు గనులపై నిరసన సెగ భగ్గుమంది. సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్‌లపై కార్మిక సంఘాల జెఏసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టింది. నల్లబ్యాడ్జీలు ధరించి కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. గతంలోనే లేబర్ కోడ్‌లను అమలు చేసేందుకు ప్రయత్నించగా దేశ వ్యాప్తంగా నిరసనలు ఉధృతంగా జరగడంతో వెనక్కి తగ్గిందని తెలిపారు. మళ్లీ ఇప్పుడు బీహార్ ఎన్నికల అనంతరం లేబర్ కోడ్ అమలుకు పూనుకుందని అన్నారు. కేవలం బడా పారిశ్రామిక వేత్తలకు మేలు చేసేందుకే కోట్లాది మంది కార్మిక వర్గాన్ని కట్టుబానిసలుగా చేసేందుకు ఈ లేబర్ కోడ్‌లను తెచ్చేందుకు కుట్రలు చేస్తుందని, ఇందులో భాగంగానే ఇటీవల లేబర్ కోడ్‌ల అమలుకు నోటిఫికేషన్లు జారీ చేసిందని అన్నారు. పాత చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు కోడ్‌లను ప్రవేశపెట్టడం అంటే కార్మికులకు ఉన్న రక్షణలన్ని తొలగిస్తూ యాజమాన్యాలు తమ ఇష్టానుసారం జీతభత్యాలు, పనిగంటలు, సౌకర్యాల కల్పన, ఉద్యోగ భద్రత హక్కు, కార్మిక సంఘాల ఏర్పాటుపై నియంత్రణలను తీసుకువచ్చే విధంగా ఈ కోడ్‌లున్నాయని అన్నారు. దేశంలోని కార్మిక వర్గమంతా ఐక్యంగా లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. అనంతరం లేబర్ కోడ్‌ల ప్రతులను దహనంచేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల జెఏసి నాయకులు ఎల్.ప్రకాష్, ఐలి శ్రీనివాస్, చెరుకు ప్రభాకర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, బేతి చంద్రయ్య, ఐ.సత్యం, చల్లా రవీందర్ రెడ్డి, బొద్దు రమేష్, వెంకటేష్, దాసరి శ్రీనివాస్, శశాంక్, బురికి రమేష్, సంపత్ రెడ్డి, రమేష్, రాజు, మామిడి తిరుపతి, కూర తిరుపతి, నరేష్ తదితరులున్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటివారైనా ఉపేక్షించింది లేదు

**- పెద్దపల్లి డిసిపి భూక్యా రాంరెడ్డి**

**- గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ సందర్శించిన డిసిపి**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటివారైనా ఉపేక్షించింది లేదని పెద్దపల్లి డిసిపి భూక్యా రాంరెడ్డి హెచ్చరించారు. గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం సందర్శించారు. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్ సెంటర్ సందర్శించి, రికార్డులు పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరిస్తూ ఫిర్యాదుల సమస్య సత్వర పరిష్కారంకి కృషి చేస్తూ బాధితులకు పోలీసులపై నమ్మకం, భరోసా కలిగే విధంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను డిసిపి ఇన్స్పెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవు తాయని, స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను అడిగి తెలుసుకు న్నారు. గంజాయితోపాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి క్రయ విక్ర యాలపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరం తరం పనిచేయాలని, నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీ సింగ్ అవసరమని, పట్టణంలో నిరంతం పోలీసులు పెట్రో లింగ్ నిర్వహించాలని స్టేషన్ అధికారులకు సూచించారు. డిసిపి వెంట గోదావరిఖని ఎసిపి మడత రమేష్ ఉన్నారు.




# 28న యాదవ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

**-సద్వినియోగం చేసుకోవాలని యాదవ సంఘం నాయకులు పిలుపు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఈ నెల 28న యాదవ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు యాదవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శిలారపు పర్వతాలు తెలిపారు. మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. యాదవ చారిటబుల్ ట్రస్టు 9వ వార్షికోత్సవం సందర్భంగా ఈ జాబ్ మేళా చేపట్టనున్నట్లు తెలిపారు. వెయ్యి మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రణాళికలు చేసినట్లు వివరించారు. పెద్దపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఈ నెల 28న ఉదయం 10గంటల నుండి ఉద్యోగ నియామకాలకు ఇంటర్వ్యూలు జరుగుతాయని తెలిపారు. నిరుద్యోగులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం జాబ్ మేళా పోస్టరును ఆవిష్కరించారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఆహ్వానించకుండా.. అవమానిస్తున్నారు

**-మద్దికుంట మాజీ సర్పంచ్ సజ్జద్ ఆగ్రహం**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను ప్రభుత్వ కార్యక్రమాలకు ఆహ్వానించకుండా.. అవమానిస్తున్నారని మద్దికుంట మాజీ సర్పంచ్ సజ్జద్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 24న జరిగిన ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమానికి ఎంపీని ఆహ్వానించలేదని, మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్న ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీకి ప్రోటోకాల్ ఉండదా అని ప్రశ్నించారు. ప్రజలచే ఎన్నుకోబడిన పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణకు ప్రోటోకాల్ విషయంలో అధికారులు వివక్ష చూపెట్టడం దారుణమన్నారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రెండేళ్ళుగా ఎంపీ పట్ల చూపెడుతున్న వైఖరి గర్హనీయమన్నారు. ఇదే విషయమై అనేకమార్లు లిఖితపూర్వకంగా లేఖలు ఇచ్చినప్పటికీ, అధికారుల తీరులో మార్పు రావడంలేదన్నారు. ప్రోటోకాల్ విషయంలో ఎంపీ గడ్డం వంశీకృష్ణను అవమానించిన జిల్లా అధికారులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు బందారి సునిల్ గౌడ్, పెరుక నవీన్, గంగుల సంతోష్, తాజొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**సామాజిక కార్యకర్త జడ్సన్ అరెస్టు అప్రజాస్వామికం**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** రిటైర్డు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని రిటైర్డు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు దామోదరరెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి సురేష్, గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ, మహిళా కార్యదర్శి రమాదేవి, రాష్ట్ర కార్యదర్శి నంబయ్య ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. రిటైర్డు ఉద్యోగుల పక్షాన ఉద్యమిస్తున్న సామాజిక కార్యకర్త బక్క జడ్సన్ అరెస్టు అప్రజాస్వామికమని పేర్కొన్నారు. 2004 మార్చి నుండి రిటైర్డు ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను చెల్లించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తున్నదన్నారు. ఇదేవిషయమై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు మద్దతుగా రాష్ట్ర గవర్నర్‌ను కలవడానికి వెళ్లగా జడ్సన్‌ను అరెస్టు చేశారని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా తమ సమస్యలను పరిష్కరించాలన్నారు.

# నారాయణపూర్ నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం అందజేస్తాం

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**గంగాధర,ప్రభాత వార్త:** గంగాధర మండలంలోని నారాయణపూర్ నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం అందజేస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. మంగళవారం గంగాధర రైతు వేదికలో మంగపేట గ్రామానికి చెందిన నారాయణపూర్ నిర్వాసితులకు పరిహారం చెక్కులను అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ కు సంబంధించిన పనులు ఆనాడు ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి హయంలోనే 70 శాతం పనులు పూర్తయినట్లు గుర్తు చేశారు. ఆ తర్వాత జరిగిన పరిణామాలతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ నిర్వాసితులను పట్టించుకున్న పాపాన పోలేదు, వారికి ఒక్క రూపాయి పరిహారం ఇవ్వలేదు, రిజర్వాయర్లో తట్టెడు మట్టిని కూడా తీయలేదని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో తాను నారాయణపూర్ గ్రామాన్ని సందర్శించిన సమయంలో నిర్వాసితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఇచ్చిన హామీని మర్చిపోకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రూ. 23.50




కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు తెలిపారు. నారాయణపూర్ రిజర్వాయర్ పరిధిలోని మంగపేట, నారాయణపూర్, చర్లపల్లి, ఇస్తారిపల్లి గ్రామాల్లో ఇల్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికి నష్టపరిహారం అందజేస్తామని భరోసా ఇచ్చారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం

మహిళ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర,ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇందిరా మహిళా, స్వశక్తి సంఘం మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొప్పదండి నియోజకవర్గం లోని ఆరు మండలాలకు చెందిన 4916 స్వశక్తి సంఘాల మహిళలకు రూ.4.76 కోట్ల విలువైన చెక్కులను ఎమ్మెల్యే అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలే కేంద్రంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. మహిళలు వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకొని గొప్ప వ్యాపారవేత్తలుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమలరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, మండల పార్టీ అధ్యక్షుడు పురుమళ్ళ మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, గంగాధర ప్రవీణ్, ఆరు మండలా లకు చెందిన తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఇరిగేషన్ శాఖ అధికారులు, ఐకెపి అధికారులు, స్వశక్తి సంఘం మహిళలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆరు మోసాల పోస్టర్ ఆవిష్కరించిన బిజెపి శ్రేణులు

మల్యాల, ప్రభాతవార్త


కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజలను గోస పెడుతుందని, ఎన్నో త్యాగాలతో పోరాడి సాధించుకున్న తెలంగాణలో గతంలో బిఆర్ఎస్ , అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో దొందు దొందేనని మల్యాల మండల బిజెపి నాయకులు విమర్శించారు, మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల మోసం నిరసన కార్యక్రమంలో భాగంగా ఈనెల 26 నుండి చేపట్టే సంతకాల సేకరణ పోస్టర్ ని ఆవిష్కరించారు, ఈ రెండు పార్టీలకు ఒకేసారి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని ఈ పార్టీల బండారం బయటపెట్టేందుకు బిజెపి కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం



లో సంతకాల సేకరణ ఉద్యమాన్ని ప్రారంభించిందని మండల బిజెపి అధ్యక్షులు మల్లేశం తెలిపారు, కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు మల్లేశం తో పాటు నాయకులు బొట్ల ప్రసాద్, కెల్లెటి రమేష్, గడ్డం నడిపి మల్లేశం, కటకం లత ,హరీష్, నీలం రవి ,రంజిత్ ,సంకీర్త్ పాల్గొన్నారు

# గ్రామాల్లో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మహిళా శక్తి చీరల పంపిణీ

**మల్యాల ,ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కానుకలుగా ఆదరిస్తున్న ఏందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం జోరుగా సాగు తుంది, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సోమవారం అధికారికంగా చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించగా, ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మంగళవారం వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు, ఈ సందర్భంగా ముత్యంపేట పరిధిలోని కొండగట్టు చెందిన మహిళలకు మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, కార్యక్రమంలో ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల సమాఖ్య సిసి మల్లేశం, అధ్యక్షులు సంత అన్విత రెడ్డి గుర్రం లావణ్య గౌడ్ వివో లు పొనగంటి గంగ, సుధా ,ఆకుల సుమలత, లత పాల్గొన్నారు,



# న్యూఢిల్లీలో మాల మహానాడు నిరసన



చొప్పదండి ప్రభాతవార్త, ఎస్సీ వర్గీకరణను నిరసిస్తూ జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకున్యూ డిల్లీ లో ఎస్సీ వర్గీకరణ ను వ్యతిరేకిస్తూ జాతీయ మాలమహాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ గైడెన్స్ ను పాటించకుండా,ఎంపెరికల్ డాటలేకుండా,కేవలం ఒకవర్గం ఒత్తిడితో రేవంత్ రెడ్డిరాజ్యాంగానికి వ్యతిరేకంగా సామాజిక వ్యవ హరిస్తున్నారని అన్నారు.జీఓ 99 రోస్టర్ వల్ల మాలలకు తీవ్ర అన్యాయం చేస్తున్నదని ఉద్యోగ,విద్య లో మాల విద్యార్థులకు ద్రోహం చేసిందని,దీని పై మాల ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ,మంత్రులు స్పందించాలని న్యాయం జరిగేలా స్పందిం చాలని లేదంటే నిరసన తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా తెలంగాణ అధ్యక్షులు, జాతీయ ప్రధాన కార్యదర్శి బైరీ నరేష్, రాష్ట్ర ప్రధాన కార్యద ఎన్నం రాజు,మేడి అంజయ్య,కరీంనగా జిల్లా అధ్యక్షుడు కాదే శంకర్,ప్రధానకార్యదర్శి ఎలుక ఆంజనేయులు,చొప్పదండి. అసెంబ్లీ ఇంచార్జి కునమల్ల చంద్రయ్య,మండల అధ్యక్షుడు తాళ్ళ సురేష్,దిలీప్, రవి, సంభోజిసునీల్ తదితరులు పాల్గొన్నారు.




# కొండగట్టు అంజన్న ఆలయానికి భక్తులు తాకిడి

మల్యాల, ప్రభాత వార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం భక్తుల రద్దీతో కళకళలాడుతుంటుంది, జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లోని మల్లన్న ఆలయానికి సత్తి వారాల సందర్భంగా వెళ్లే భక్తులు సోమ వారం రాత్రి కొండగట్టు కు చేరుకొని మర్నాడు మంగళవారం ఉదయం శ్రీ స్వామివారిని దర్శించుకుని వెళ్లడంతో ఆలయ ్ర లో రద్దీ ఏర్పడింది, వివిధ ప్రాంతాల నుండి సోమవారం రాత్రి పెద్ద ఎత్తున భక్తులు వాహనాలలో తరలిరావడంతో పార్కింగ్ చేసేందుకు పై జంక్షన్ ప్రాంతంలో రద్దీ ఏర్పడింది, కాగా రాత్రి కొండపైకి చేరుకున్న భక్తులు ఆలయ పరిసరాలలో నిద్రించి తెల్లవారుజాము నుండి కోనేరు లో స్నానాలు ఆచరించి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు,

# భక్తుడు పోగొట్టుకున్న సెల్ ఫోన్ అందించిన పోలీసులు

మల్యాల , ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం కు హైదరాబాద్ కు చెందిన విజయ్ కుమార్ రావు అనే భక్తుడు అనారోగ్యంతో ఉండగా తన కుటుంబంతో కలిసి వీల్ చైర్ లో వచ్చి శ్రీ స్వామివారి దర్శనం చేసుకునే సమయంలో తన వెంట తెచ్చుకున్న రెడ్ మీ సెల్ ఫోన్ పోగొట్టుకున్నాడు, కాగా అట్టి సెల్ ఫోన్ సెక్యూరిటీ పోలీసులకు లభించడంతో సదరు భక్తుడు పోగొట్టుకున్న అట్టి సెల్ ఫోన్ ను విచారణ జరిపిన అనంతరం అందజేసినట్లు అవుట్ పోస్ట్ ఎఎస్ఐ చిలుక శ్రీనివాస్ తెలిపారు

# మంగళపల్లిలో చీరలు పంపిణీ

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి మండలంలోని మంగళపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తి చీరలు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని పేదల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ వెల్మ తిరుపతిరెడ్డి,, ఒరుగల రమేష్,, వెల్మ బాల కృష్ణారెడ్డి ఒన్నారం మల్లయ్య,, బదుగులత, తార, పలువురుమహిళలు తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేములవాడ ఎమ్మెల్యేకు తృటిలో తప్పిన పెను ప్రమాదం

- డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణ పరిశీలనలో కుంగిన బేస్మెంట్

- ఎమ్మెల్యే, కలెక్టర్ పడబోగ పట్టుకొని పైకి లేపిన అధికారులు, కార్యకర్తలు

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు మంగళవారం పెను ప్రమాదం తృటిలో తప్పింది. డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలను పరిశీలించడానికి కలెక్టర్‌తో కలిసి వెళ్లి బేస్మెంట్‌పై నిల్చుని పరిశీలిస్తుండగా, ఒకసారి కృంగిపోయింది. దీంతో ఎమ్మెల్యే, కలెక్టర్ కుదుపునకు గురి కావడంతో అధికారులు, కార్యకర్తలు పట్టుకొని పైకి లేపారు. ఒక్కసారిగా బేస్మెంట్ కుంగిపోవడంతో అందరూ అవాక్కయ్యారు. వెంటనే ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సంఘటనపై స్పందించారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ఈ ఘటన జరిగిందన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి నాణ్యత



ప్రమాణాలను మెరుగు పరిచి ఇల్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. గతంలో మేము చేసిన ఆరోపణలు నిజం అయ్యాయన్నారు. వాళ్ల పాలనలో డబ్బులు దోచుకోవడమే పనిగా పనులు చేశారని ఎద్దేవ చేశారు. దేవుడి దయవల్ల ఏమీ కాకపోవడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.

# నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

- రాజన్న ఆలయ విస్తరణ పనులు పరిశీలించిన ప్రభుత్వ విప్, ఇన్‌ఛార్జి కలెక్టర్

- భీమేశ్వర ఆలయంలో పూజలు, కోడె మొక్కులు

వేములవాడ, ప్రభాతవార్త:

నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనులను ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు. ఆలయ దక్షిణ భాగంలో భారీ యంత్రాలతో చేస్తున్న పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అంతకు ముందు వేములవాడ ఆర్టీసీ డిపో సమీపంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రభుత్వ విప్, ఇన్‌ఛార్జి కలెక్టర్ పరిశీలించారు. మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మిస్తున్నారు? ఎప్పటి వరకు పూర్తి చేస్తారో ఆరా తీశారు. మొత్తం రూ.5కోట్ల 64లక్షల వ్యయంతో 144 ఇండ్లు నిర్మిస్తున్నామని అధికారులు తెలిపారు. అక్కడి నుంచి నేరుగా మూలవాగుపై నిర్మిస్తున్న నూతన బ్రిడ్జి పనులను, వేములవాడ ప్రధాన ఆలయం నుంచి తిప్పాపూర్ బస్టాండ్ వరకు నిర్మిస్తున్న రోడ్డు, డ్రైనేజీ పనులను పరిశీలించారు. భీమేశ్వర ఆలయంలో భక్తుల కోసం చేస్తున్న



ఏర్పాట్లను పరిశీలించారు. షవర్లు, కళ్యాణ కట్ట, క్యూలైన్లు పరిశీలించి, ఆలయ ఈఓ, ఇంజనీరింగ్ అధికారులకు విప్, ఇన్‌ఛార్జి కలెక్టర్ సూచనలు చేశారు.

**భీమేశ్వర ఆలయంలో పూజలు...**

భీమేశ్వర ఆలయంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా విప్, ఇన్‌ఛార్జి కలెక్టర్ కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఇన్‌ఛార్జి కలెక్టర్‌ను ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆశీర్వాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, ఆలయ ఈఓ రమాదేవి, తహశీల్దార్ విజయ ప్రకాష్ రావు తదితరులున్నారు.

# ముంబైలోని జహంగీర్ ఆర్ట్ గ్యాలరీలో రుద్రంగి యువకుడి చిత్రకళ ప్రదర్శన

రుద్రంగి ప్రభాత వార్త:



ముంబైలోని జహంగీర్ ఆర్ట్ గ్యాలరీలో రుద్రంగి యువకుడు మంచ శ్రీనివాస్ చిత్రకళ ప్రదర్శన సోమవారం ప్రారంభం కాగా ముంబైనగరపాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ అల్లె చక్రపాణి ముఖ్య అతిథిగా హాజరై ఆర్ట్ గ్యాలరీని ప్రారంభించారు. చిత్ర ప్రదర్శనలో శ్రీనివాస్ వేసిన చిత్రాలుపలువురిని ఆకర్షించాయి. ఈ సందర్భంగా అల్లె చక్రపాణి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన మంచ శ్రీనివాస్ గీసిన చిత్రాలు ఎంతో కళాత్మకంగాసమాజానికి మంచి సందేశాన్ని అందించే విధంగా ఉన్నాయన్నారు. జాతీయ స్థాయిలో రాణిస్తూ నేటి యువతరానికి స్ఫూర్తిగా నిలుస్తున్న శ్రీనివాస్ అభినందించి,ఇదే ప్రేరణతో ముందుకు సాగుతూ చిత్రకళలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాక్షించారు. ముంబైలోని జహంగీర్ గ్యాలరీలో ఏర్పాటు చేసిన సోలోఆర్ట్ ఎగ్జిబిషన్ ఈ నెల 24 నుండి 30వ తేది వరకు కొనసాగుతుందని గ్యాలరీ నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వయం కృషి ఫౌండేషన్ సభ్యులుగంగాధర్, శ్రీనివాస్, శ్రీధర్, రాంమోహన్, రామలింగం, శివకుమార్, గడ్డం హరీష్, సాయిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# హద్దుకు మించి నిర్మించిన ఇంటిని కూల్చివేసిన మునిసిపల్ అధికారులు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



వేములవాడ మెయిన్ రోడ్డు లో హద్దుకి మించి నిర్మించిన ఓ భవనాన్ని మున్సిపల్ అధికారులు మంగళవారం కూల్చివేశారు. వేములవాడ మెయిన్ రోడ్డు ను రాజన్న ఆలయం నుండి బ్రిడ్జి వరకు 80 ఫీట్లతో నిర్మించేందుకు నిర్ణయించి అంతకు మించి ఉన్న నిర్మాణాలను అధికారులు కూల్చివేశారు. అయితే గతంలో కొందరు భవన యజమానులు కోర్టుకు వెళ్లగా అట్టి నిర్మాణాలను అధికారులు కూల్చివేయకుండా వదిలివేసి మంగళవారం తిరిగి పనులను ప్రారంభించారు. రోడ్డుకు ఇరువైపులా మురికి కాలువల కోసం పనులు ప్రారంభించారు. కాగా వేములవాడ వేణుగోపాల స్వామి గుడి ఎదురుగా ఓ భవన యజమాని హద్దుకు మించి స్లాబ్ వేసి దుకాణాలు నిర్మించారు. 80 ఫీట్లు రోడ్డు వదిలి నిర్మాణాన్ని చేయాల్సిన సదరు భవన యజమాని దాదాపుగా నాలుగు ఫీట్ల వరకు స్లాబును ముందుకు పెంచి నిర్మాణాన్ని చేపడమే కాకుండా షెటర్లు కూడా బిగించి కిరాయికి ఇచ్చాడు. అయితే గత కొన్ని రోజుల నుండి అధికారులు ఆ భవన యజమానికి హద్దులకు మించి భవనాన్ని నిర్మించవద్దని చెప్పిన పట్టించుకోకపోవడంతో మంగళవారం టౌన్ ప్లానింగ్ అధికారి అన్సారి నేతృత్వంలో అధికారులు ఆ భవనాన్ని కొంతమేర కూల్చివేశారు. హద్దుకుమించి ఎవరు కూడా నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామని టౌన్ ప్లానింగ్ అధికారులు హెచ్చరించారు.




# బండపల్లిలో మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

చందుర్తి ప్రభాతవార్త



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, చందుర్తి మాజీ ఎంపీపీ గడ్డం రవీందర్ రెడ్డి నాల్గవ వర్ధంతి వేడుకలను చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో మంగళవారం గ్రామ నాయకులు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కటుకం మల్లేశం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రవీందర్ రెడ్డి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. రవీందర్ రెడ్డి తండ్రి తిరుపతిరెడ్డి స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని రజాకార్లను ఎదిరించిన చరిత్ర ఉందన్నారు. రవీందర్ రెడ్డి కూడా తండ్రి బాటలో నడుస్తూ పేదల సంక్షేమం కోసం పోరాటం చేశారన్నారు. రవీందర్ రెడ్డి రెండు పర్యాయాలుగా బహుజన్ సమాజ్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేశారని గుర్తు చేశారు. బండపల్లి సర్పంచ్ గా, చందుర్తి ఎంపీపీగా పనిచేసి అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, అంబాల దాస్, పొక్కిలి బాబు, గడ్డం మహేష్, చిగుర్ల మహేష్, గడ్డం శ్రీకాంత్, కుమ్మరి స్వామి,మ్యాకల బాబు, మల్యాల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి**

చందుర్తి ప్రభాతవార్త



గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని,గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రజా ప్రభుత్వానికి ప్రజలు సహకరించాలని రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి అన్నారు,కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ తో కలిసి చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో మూడపల్లి,ఎన్గల్ రోడ్డు నిర్మాణపు పనులకు, సీసీ రోడ్లకు భూమి పూజ చేశారు. ఉపాధి హామీ నిధులు ఎనిమిది లక్షలు, సీసీ రోడ్లకు ఏడు లక్షల తో భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో చందుర్తి మండలంలోని పలు అభివృద్ధి పనులకు అనేక నిధులు కేటాయించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతున్న తరుణంలో రేవంత్ రెడ్డి సర్కార్ కు మండల ప్రజలు అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ పుల్కం మోహన్, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు బాణాల రవీందర్ రెడ్డి నాయకులు సంటి దాసు, పుల్కం లచ్చయ్య, గనికంటి ప్రభాకర్, రవీందర్‌రావు,వట్టిమల్ల రవి ఎంపీడీవో రాధ, ఎంపీవో ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు

# పోలీసులపై నమ్మకం, భరోసా పెరిగేలా విధులు నిర్వహించాలి

**-పెద్దపల్లి డిసిపి భూక్యా రాంరెడ్డి**

**-ముత్తారం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డిసిపి**

ముత్తారం, ప్రభాతవార్త:

పోలీసులపై మరింత నమ్మకం, భరోసా పెరిగేలా విధులు నిర్వహించాలని పెద్దపల్లి డిసిపి భూక్యా రాంరెడ్డి అన్నారు. ముత్తారం పోలీస్ స్టేషన్‌ను డిసిపి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్ సెంటర్ సందర్శించి, పలు రికార్డులు పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరిస్తూ ఫిర్యాదుల సమస్య సత్వర పరిష్కారంకి కృషి చేయాలన్నారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను డిసిపి ముత్తారం ఎస్ఐ ఎన్.రవికుమార్‌ని అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిధిలో



అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి... స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు, వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత వివరాలు అడిగి తెలుసుకున్నారు. డిసిపి వెంట గోదావరిఖని ఎసిపి మడత రమేష్, మంథని సిఐ బి.రాజు ఉన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలకు కోడిగుడ్ల కొరత

**-పట్టించుకోని అధికారులు**

మంథని రూరల్ ప్రభాతవార్త:

అంగన్వాడి పాఠశాలల్లో చిన్నారులకు అందాల్సిన కోడిగుడ్లు గత కొద్ది రోజుల నుండి ఇవ్వకపోవడంతో చిన్నారులు కేవలం అన్నం తోనే సరిపెట్టు కుంటున్నారు. మంథని మండలంలోని ఎక్లాస్పూర్ సెక్టార్ పరిధిలోని పలు అంగన్వాడి పాఠశాలలోనీ చిన్నారులకు గత పది రోజులుగా కోడిగుడ్లు సరఫరా లేక పోయినను అధికారులు పట్టించుకోకపోవడంతో చిన్నారులకు కోడిగుడ్లు దొరకటం లేదు. సంబంధిత అధికారులు సరైన పర్యవేక్షణ లేకపోవడంతో కోడిగుడ్లు ఇతర పౌష్టికాహార పదార్థాలు సరఫరా చేసే వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. మండలంలోని రచ్చపల్లి అడ్యాల, బిట్టుపల్లి, వెంకటాపూర్ , ఎక్లాస్పూర్, గోపాల్పూర్ ధర్మారం కొద్దిగా



గ్రామాల్లోని అంగన్వాడి పాఠశాలలో కోడిగుడ్లు సరఫరా లేక చిన్నారులు ఉపవాసాలు ఉంటున్నారు. అదేవిధంగా గుంజపడుగు సెక్టార్ పరిధిలో సైతం పలు అంగన్వాడీ కేంద్రాల్లో కోడిగుడ్ల సరఫరా లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చిన్నారులకు పౌష్టికాహారం తో పాటు కోడిగుడ్లను సరఫరా చేయాలని పలువురు కోరుకుంటున్నారు.

## మానసిక ప్రశాంతతే ముఖ్యం

మంథని ప్రభాత వార్త:



మనిషి జీవితంలో మానసిక ప్రశాంతతే అన్నింటికంటే ముఖ్యమైందని వన్నెస్ ట్రైనర్, మంథని అగ్రికల్చర్ ఏడి అంజనీ అన్నారు. మంగళవారం మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ నేటి సమాజంలో యువత తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. . తమ జీవితంలో తీసుకునే నిర్ణయాల్లో ఏర్పడే గందరగోళంతోనే ఇలాంటి పరిస్థితి ఉంటుందన్నారు. ఎప్పుడైతే మానసికంగా ప్రశాంతత అలవాటు అవుతుందో అప్పుడు తాము తీసుకున్న నిర్ణయంపై ఓ అంచనా ఉంటుం దన్నారు. ఆవేశంలో తీసుకుని నిర్ణయాలు ఇబ్బందులకు దారి తీస్తాయన్నారు తల్లిదండ్రులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని వారిని ఇబ్బందులు గురి చేసే విధంగా ప్రవర్తించవద్దన్నారు. నిత్యం సాధన ద్వారా మనసును అదుపులో ఉంచే విధంగా ప్రాక్టీస్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సయ్యద్ సలీం, స్టూడెంట్ కౌన్సిలర్ ఎల్ ఆర్ కే రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముత్తారం జూనియర్ కళాశాలలో హెల్ప్ హార్ట్‌ఫుల్ నెస్ ప్రోగ్రాం

ముత్తారం, ప్రభాతవార్త:



విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు మంగళవారం ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెల్ప్ హార్ట్‌ఫుల్ నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. స్టూడెంట్ కౌన్సెలర్ జె.రాజేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రైనర్స్ సిహెచ్.సరోజ, ఎం.రాధాలక్ష్మి రంగనాథ్, ఇ.అనసూయ మెడిటేషన్, బలం బలహీనతలపై తరగతులు చేపట్టారు. విద్యార్థులు చదువుకునే సమయంలో, పరీక్షలప్పుడు ఎలాంటి మానసిక ఒత్తిళ్లకు గురికావద్దని, విద్యతో కొత్త విషయాలు తెలుసుకుంటున్నామని ఆసక్తి చూపుతూ ఉత్సాహంగా విద్యను అభ్యసించాలని సూచించారు. ధ్యానం చేయడం వల్ల మానసిక ఒత్తిళ్లను దూరం చేసుకోవచ్చని, తద్వారా చక్కగా చదువుకోవచ్చని సూచించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ జివిఎన్ రావు మాట్లాడుతూ 16 వారాల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశానికి సర్దార్ వల్లాభాయ్ పటేల్ ఎనలేని సేవలు

ముత్తారం, ప్రభాతవార్త:



దేశానికి మొదటి ఉప ప్రధానిగా సర్దార్ వల్లా భాయ్ పటేల్ ఎనలేని సేవలు అందించారని ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ జివిఎన్ రావు అన్నారు. ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లాభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను మంగళవారం ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లాభాయ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లా భాయ్ పటేల్ దేశ స్వాతంత్ర సమరయోధునిగా ఎంతో కృషి చేయడంతోపాటు స్వాతంత్రం అనంతరం 500 సంస్థానాలను సైనిక చర్యతో దేశంలో విలీనం చేసిన మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ జె.రాజేశం, డాక్టర్ ఎం.శివదాస్, ఎన్.పూర్ణచందర్, ఎం.వెంకట కృష్ణ రెడ్డి, ఎన్.లింగమూర్తి, కె.రుక్మ, ఎన్.జెరూష, సి.శ్రీనివాస్, పి.జయ, ఐ.బన్సీలాల్, డాక్టర్ జి.చంద్రమోళి, ఆర్.సంపత్, రాజనర్సు, విద్యార్థినీ, విద్యార్థులున్నారు.

## మహిళల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**కాంగ్రెస్ లక్కారం గ్రామ అధ్యక్షుడు తాళ్లపల్లి విష్ణువర్ధన్ గౌడ్**

ముత్తారం, ప్రభాతవార్త:

మహిళల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ లక్కారం గ్రామ అధ్యక్షుడు తాళ్లపల్లి విష్ణువర్ధన్ గౌడ్ అన్నారు. గ్రామంలో మహిళలకు ఇందిరమ్మ చీరలను మంగళవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. మహిళల సంక్షేమం, అభ్యున్నతి కోసం ప్రజా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతుందని, వీటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కుమారస్వామి, తాళ్లపల్లి చంద్రమోళి, రాజయ్య, రాంబాబు, హరీష్, జంగాపల్లి సత్యనారాయణ, ఎం.రూపేష్, బిత్తిని రవి, టి.మొగిలి, దొంతరవేన రమేష్, గడ్డం సత్యనారాయణ, పంజాల సమ్మయ్య, మాదాసి శ్రీకాంత్ తదితరులున్నారు.



# మంథని వార్త

## సాంకేతిక విద్యను అందిపుచ్చుకోవాలి

**-రిటైర్డ్ ప్రిన్సిపల్ అంబరీష్**

మంథని ప్రభాతవార్త:



నేటి ఆధునిక కాలంలో సాంకేతిక విద్యను ప్రతి ఒక్కరూ అందిపుచ్చు కోవాలని రిటైర్డ్ ప్రిన్సిపాల్ అంబరీష్ అన్నారు మంగళవారం మంథనిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో దాతలు అందజేసిన కంప్యూటర్ ల్యాబ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఈ కళాశాలలోనే ప్రిన్సిపల్ గా పనిచేసి పదవి విరమణ పొందాలని,తాను చిట్టచివరిసారిగా పనిచేసిన కళాశాలకు ఏదో ఒకటి చేయాలని ఉద్దేశంతో దాతలను సంప్రదించగా పది కంప్యూటర్లను అందజేశారన్నారు.వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని సాంకేతిక రంగంలో దూసుకెళ్లాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ సయ్యద్ సలీం మాట్లాడుతూ తన గురువు గారైన అంబరీష్ విద్యార్థిలకు ఎంతో ఉపయోగకరమైన కంప్యూటర్లను అందించడంలో కీలక భూమిక పోషించారన్నరు. తమ కళాశాలకు కంప్యూటర్లు అందజేసిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ శ్రీరామబట్ల అనిరుద్,. వ్యాపారవేత్త వడివేల్ సేవాచి, టెక్నికల్ ఇంజనీర్ ప్రశాంత్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల కళాశాల విద్యార్థినీలకు గీజర్ సౌకర్యం

**-ప్రాజెక్టు రెస్క్యూ ఫౌండేషన్ ఔదర్యం**

మంథని రూరల్ ప్రభాతవార్త;



మంథని గిరిజన గురుకుల కళాశాల విద్యార్థినిలకు చలికాలం దృష్ట్యా గీజర్ సౌకర్యం కల్పించి ప్రాజెక్టు రెస్క్యూ ఫౌండేషన్ ఇండియా ఔదార్యం చాటుకున్నారు. మంగళవారం అమ్మ స్వచ్ఛంద సంస్థ సహకారంతో గిరిజన గురుకుల ఆశ్రమ కళాశాల ఉపాధ్యాయులకు గీజర్ అందజేశారు. ఇటీవల అమ్మా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణాపై అవగాహన సదస్సు గిరిజన ఆశ్రమ కళాశాలలో నిర్వహించగా విద్యార్థినిలు గీజర్ లేక ఇబ్బందులు పడుతున్నామని ప్రాజెక్టు రెస్క్యూ ఫౌండేషన్ ఇండియా డాక్టర్ మాథ్యూ డేనియల్ దృష్టికి తీసుకురావడంతో విద్యార్థుల సౌకర్యార్థం గీజర్ మంజూరు చేసి మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అంకరి కుమార్, కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ అమ్మ ఆనంద్ కుమార్, గిరిజన గురుకుల కళాశాల వైస్ ప్రిన్సిపల్ అరుణ, లెక్చరర్స్ శ్రీలత, రజిత, విశ్వశాంతి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సౌకర్యార్థం బోర్వెల్ ఏర్పాటు

మంథని రూరల్ ప్రభాతవార్త;

మండలంలోని ఖానాపూర్ గ్రామంలో ప్రజల అవసరాల రీత్యా బోర్వెల్ లో ఏర్పాటు చేసినట్టు మాజీ సర్పంచులు శ్రీమంతుల ఓదెలు, శ్రీనివాస్ తెలిపారు. గ్రామంలోనిహనుమాన్ టెంపుల్ దగ్గర ప్రజల సౌకర్యం కోసం ఐటి శాఖ మంత్రి ప్రజల కోరిక మేరకు బోర్ వెల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రజా ప్రభుత్వంలో సమస్యల పరిష్కారానికి కృషి

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

గొల్లపల్లి, ప్రభాతవార్త :

చాలాకాలంగా నెలకొన్న సమస్యల ను ప్రజా పాలన ప్రభుత్వంలో పరిష్కారానికి కృషి చేస్తున్నామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని శ్రీరాములపల్లిలో గృహాల పై నుండి వెళుతున్న 11 కెవి, 33 కెవి, ఎల్ టి విద్యుత్ లైన్ల ను తొలగించడానికి 60 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. విద్యుత్ లైన్లను తొలగించడానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ తో కలిసి మంగళవారం కొబ్బరికాయ కొట్టి పనుల ప్రారంభానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలో గృహాల పై నుండి వెళ్తున్న విద్యుత్ తీగలను తొలగించడానికి నాలుగు కోట్ల రూపాయలు మంజూరు చేపించినట్టు తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజా సమస్యల పరిష్కారం ,ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నామని అన్నారు. విద్యుత్తు లైన్ల తొలగించడానికి నిధులు మంజూరు కు కృషి చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు, స్థానిక నాయకులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు చాలాకాలంగా పడుతున్న ఇబ్బందులను గ్రహించి సమస్య పరిష్కారం చేసిన మంత్రికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈబి. సుదర్శనం, డీఈ జగిత్యాశ్రీ కె. గంగారం, గొల్లపల్లి ఏ డి ఈ పి. వరుణ్ కుమార్, తహసిల్దార్ ఎం డి అబ్దుల్ మజీద్, గొల్లపల్లి ఏ ఇ కె. రాకేష్ కుమార్, మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ శనిగరపు మల్లేశం, మాజీ ఎంపిటిసి లంబ లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కిష్టంపేట రమేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యుత్‌సబ్ ఇంజినీర్లు, ఓఅండ్ఎం సిబ్బంది పాల్గొన్నారు

## కేజీబీవీలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అదనపు తరగతి గదుల నిర్మాణ నిమిత్తం 53 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి. మంగళవారం స్థానిక నాయకులు, అధికారులు టెంకాయ కొట్టి అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు .ఈ కార్యక్రమంలో కేజీబీవీ జిల్లా కోఆర్డినేటర్ సత్యనారాయణ, ఎంపీడీవో నీలగిరి రవీందర్ రావు, ఎంఈఓ చెరుకు రాజన్న,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, కేజీబీవీ ఎస్ఓ పద్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాపల్లి గంగన్న, కట్ట లక్ష్మణ్ రావు, గురజాల బుచ్చిరెడ్డి, తాడూరి సత్యనారాయణ, కాసారపు అరవింద్ గౌడ్, నేరెళ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

ధర్మపురి, ప్రభాతవార్త



ధర్మపురి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి ్ర, షాదీ ముబారక్ లబ్ధిదారులకు ధర్మపురి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య మంగళవారం అధికారులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. 119 మంది లబ్ధిదారులకు రూ.1,19,13804 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహశీల్దార్ తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, చీపిరిశెట్టి రాజేష్, చిలుముల లక్ష్మణ్, సింహరాజు ప్రసాద్, సుముక్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 69 మంది లబ్ధిదారులకు 69 లక్షల రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మీ ్ర, షాది ముబారక్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎండి మజీద్,ఎంపీడీవో రవీందర్ రావు,ఆర్ ఐ అనూష,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి,రాఘవపట్నం మాజీ సర్పంచ్ కాసారపు అరవింద్ గౌడ్,గుంజపడుగు మాజీ ఉపసర్పంచ్ కస్తూరి హరి కిరణ్, గురిజెల బుచ్చిరెడ్డి,కట్ట లక్ష్మణ్ రావు,రాపల్లి గంగన్న,వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు రేవెల్లి సత్యనారాయణ, ఆకుల సుమన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మ్రోగిన సర్పంచ్ ఎన్నికల నగరా

**27 నుండి నామినేషన్లు, 3 న విత్ డ్రాలు,**

**మొదటి విడత మంథని డివిజన్**

మంథని ప్రభాతవార్త:

రాష్ట్ర ఎన్నికల కమిషన్ సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ను ఖరారు చేసింది. ఈనెల 27 నుండి నామినేషన్ ప్రక్రియ మొదలుగా 30వ తేదీ వివరాలు తో ముగుస్తుంది. కాగా నవంబర్ 11వ తేదీన ఎన్నికలు అదే రోజు సాయంత్రం ఫలితాలు వెల్లడిస్తారు. నవంబర్ 11వ తేదీన జరిగే మొదటి విడత ఎన్నికల్లో మంథని డివిజన్లోని మంథని ,ముత్తారం, రామగిరి, కమాన్పూర్ మండలాల్లో ఎన్నికల ప్రక్రియ నిర్వహించనున్నారు మొదటి విడత నిర్వహించిన మధ్య డివిజన్లోని మంథని మండలంలో 35 గ్రామ పంచాయతీలు, ముత్తారం మండలంలో 16 గ్రామ పంచాయతీలు, రామగిరి మండలంలో 15 గ్రామ పంచాయతీలు, కమాన్పూర్ మండలంలో 9 గ్రామపంచాయతీలలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నారు. దీనికోసం ఎన్నికల అధికారులు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు సిద్ధం చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్ ఖరారు చేయడంతో ఒక్కసారిగా గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలైంది

## ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని పిలుపు

..**గోదావరిఖని, ప్రభాతవార్త:**స్థానిక పీజీ కళాశాల ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రవేశోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్టీపీసీ రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత పాల్గొని ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని సాధించే దిశగా కృషి చేయాలని అన్నారు. నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడంతో పాటు విలువలతో కూడిన జీవితాన్ని గడపాలని సూచించారు. ఎన్టీపీసీ హెచ్ఆర్ విభాగాధిపతి బిజయ్ కుమార్ సిగ్దర్ మాట్లాడుతూ ఫైనాన్స్, మార్కెటింగ్, మానవ వనరుల విభాగాలలో మేనేజ్మెంట్ విద్యార్థులకు ఉన్నటువంటి ఉద్యోగ అవకాశాల గురించి వివరించారు. ఎన్టీపీసీ ఏజీఎం రావత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో పాటు ఉద్యోగ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఈ. మనోహర్ మాట్లాడుతూ గోదావరిఖని పరిశ్రమల పరిసర ప్రాంతంలో గత 25 సంవత్సరాలుగా పీజీ కళాశాల ఎంబీఏ కోర్సును విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ రవి, డాక్టర్ అంబికా, డాక్టర్ రఘుపతి, రమ్య, డాక్టర్ సుధా, అనిల్ కుమార్, రవీందర్, శ్యాం ప్రసాద్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త



## కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

ధర్మపురి, ప్రభాతవార్త.



ధర్మపురి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి ్ర, షాదీ ముబారక్ లబ్ధిదారులకు ధర్మపురి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య మంగళవారం అధికారులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. 119 మంది లబ్ధిదారులకు రూ.1,19,13804 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహశీల్దార్ తిరుపతి,కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, చీపిరిశెట్టి రాజేష్, చిలుముల లక్ష్మణ్, సింహరాజు ప్రసాద్, సుముక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

ధర్మపురి.ప్రభాతవార్త.



ధర్మపురి మండలం రాయపట్నం, రాజారం గ్రామాల్లో లబ్ధిదారులకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు వీటిని పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, సింహరాజు ప్రసాద్, ఎదులాపురం మహేందర్, గుడ్ల రవీందర్, కమలాకర్, సుముక్, తిరుపతి రాజారం గ్రామ కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### డి.ఎస్.పి రఘు చందర్

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మాదక ద్రవ్యాలు , మత్తు పదార్థాలకు బానిస కాకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని డీఎస్పీ రఘు చందర్ అన్నారు. మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలలో భాగంగా మంగళవారం మల్లన్న పేటలో జాతర ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. వివిధ గ్రామాలలో తిరిగే ఆటోలు ,స్కూలు బస్సులకు గంజాయి నిర్మూలన గూర్చి అవగాహన కల్పించే పోస్టర్లను అంటించారు. అనంతరం డీఎస్పీ రఘుచందర్ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉండాలని తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. మాదక ద్రవ్యాల వలన జరిగే అనర్థాల గురించి ప్రజలకు వివరించారు. వెంట ధర్మపురి సిఐ రామ నరసింహారెడ్డి, ఎస్సై ఎం కృష్ణ సాగర్ రెడ్డి ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# రైతుల శ్రేయస్సు కోసం.. బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టుడు..

**◗ఇసుక మాఫీయాతో కుమ్మక్కై.. కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చుడు..**

**ఇదేన మన ప్రజాపాలన..**

**◗ రాష్ట్ర మాజీ మంత్రి హరీష్‌రావు ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు..**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన తర్వాత రాష్ట్రంలోని రైతాంగం కోసం.. మత్స్యకారుల కోసం.. గొల్ల, కురుమల కోసం.. సాగునీరు, తాగునీటి కోసం ఎక్కడ వర్షపు చుక్క పడ్డ వాటిని ఒడిసి పట్టుకుని రాష్ట్ర అభివృద్ధికి వినియోగించామని ఆ కోణంలోనే ఆనాడు కేసిఆర్ హాయాంలో రాష్ట్రంలో 1200 చెక్‌డ్యాంలు, వేలాది కోట్ల ఖర్చుతో నిర్మిస్తే ఇసుక మాఫీయాలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికార యంత్రాంగం కుమ్మక్కై చెక్‌డ్యాంలను పేల్చివేస్తున్నారని ఇదేన ప్రజాపాలన అంటే.. డ్యాం పేల్చివేసి రోజులు గడుస్తున్న ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు. బాధ్యులైన వారిని అరెస్టు చేయలేదంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై.. రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఘాటు విమర్శలు చేసారు. మంగళవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మండలం విలాసాగర్, తనుగుల గ్రామాల మద్యన ఉన్న చెక్‌డ్యాంను ఇసుకాసురులు పేల్చివేసి నీరు వాగులో వృదా పోతున్న చర్యలు తీసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రపోతుందని హరీష్‌రావు తీవ్రంగా దుయ్యబట్టారు. చెక్‌డ్యాం తెగిపోయిన ప్రదేశానికి మాజీ మంత్రులు హరీష్‌రావుతో పాటు గంగుల కమలాకర్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మనోహర్‌రెడ్డి, రసమయి బాలకిషన్, సుంకె రవికిషన్, డాక్టర్ సంజీవ్‌తో పాటు బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ శ్రేణులు చెక్ డ్యాం పేల్చివేసిన ప్రాంతానికి చేరుకుని గంటపాటు పరిశీలించారు. ఈ సంఘటనపై మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ నెల 15రోజుల క్రితం అత్యధికంగా కురిసిన భారీ వర్షాల వల్ల కరీంనగర్ లోయర్ మానేర్ డ్యాం నిండిపోయి 14 గేట్లు ఎత్తివేసిన నెల రోజులు ప్రవహించిన నీటి ప్రవాహాన్ని తట్టుకున్న విలాసాగర్ చెక్‌డ్యాం పగలు, రేయి తేడా లేకుండా ఆ ఒడ్డు, ఈ ఒడ్డు పట్టుకుని నీరు ప్రవహించిందని, మూడు, నాలుగు రోజుల క్రితం ఇసుక సరఫరా చేసే స్మగ్లర్‌లు అధికార పార్టీ నేతలతో పోలీస్ యంత్రాంగంతో, రెవెన్యూ యంత్రాంగంతో కుమ్మక్కై అర్ధరాత్రి పూట చెక్‌డ్యాం పేల్చివేయడంతో శబ్దాలు వినిపించాయని పక్కన ఉన్న గ్రామాల రైతులు మొరపెట్టుకుంటున్నారని మాజీ మంత్రి హరీష్‌రావు తీవ్రంగా దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఇసుక మాఫీయా రాజ్యమేలుతుందని, ఎక్కడైతే అక్రమంగా ఇసుక తోడడానికి అడ్డంకిగా ఉన్న చెక్‌డ్యాంలను ఇసుకాసురులు గతంలోను హుస్సేన్‌మియా వాగుపై ఫిల్ చేసే సమయంలో రైతులు నేరుగా పట్టుకున్నారని, కేసు నమోదు చేసిన ఈ రోజు వరకు ఎలాంటి చర్యలు లేవన్నారు. విలాసాగర్ చెక్‌డ్యాంను గుర్తు తెలియని ఇసుక స్మగ్లర్లు పేల్చివేస్తే.. ఫిర్యాదు చేయడానికి స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన రైతులను గంటల పాటు ఆరుబయట నిలబెట్టి ఫిర్యాదు తీసుకోవడానికి ఇబ్బందులకు గురిచేసారని, రేపు రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమని, ఎవరిని వదిలిపెట్టమని మాజీ మంత్రి హరీష్‌రావు హెచ్చరించారు. రోజులు గడిచిన ఎలాంటి చర్యలు లేవన్నారు. చెక్‌డ్యాం కూలిపోవడంలో కాంట్రాక్టర్ తప్పిదం అయితే ఆ కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టండి అంటూ హరీష్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ పాలనలో రెండు సార్లుగా సాగునీరు అందక భూములు బీళ్లుగా మారిపోతున్నాయన్నారు. కేసిఆర్ నిర్మించిన తెలంగాణ ప్రజల కలల ప్రాజెక్టు కాళేశ్వరంపై విషం చిమ్ముతున్నారని హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేసారు. కాలువలు తవ్వి కాళేశ్వర్ పూర్తి చేస్తే.. కేసిఆర్‌కు ఎక్కడ మంచి పేరు వస్తుందని కుట్రలు, కుళ్లుతో చేయడంలేదన్నారు. కాళేశ్వరం భాగంలోనే మల్లన్న సాగర్ నుండి హైద్రాబాద్‌కు తాగునీరు తీసుకుంటున్నారని ఈ విషయంలో ముఖ్యమంత్రి తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని హరీష్‌రావు దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ విధానాల వల్ల ప్రస్తుత పరిస్థితుల్లో కాళేశ్వరం ప్రాజెక్టు సైతం ఎక్కడ పేల్చి వేస్తారోనని హరీష్‌రావు విలేకరుల సమావేశంలో పలు అనుమానం వ్యక్తం చేసారు.

### తక్షణమే ఇసుక మాఫీయాను అరెస్టు చేయాలి.. హరీష్ డిమాండ్

రాష్ట్రంలో గడిచిన రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నోళ్లలో మన్నుకొట్టిందని, ఇసుక మాఫీయాలతో చేతులు కలిపిందని, రాష్ట్రంలో పలుచోట్ల జరిగిన చెక్‌డ్యాంల కూల్చివేతలపై సమగ్రా న్యాయ విచారణ జరిపి ఏ స్థాయి వ్యక్తులైన తక్షణమే అరెస్టు చేయాలని మాజీ మంత్రి హరీష్‌రావు డిమాండ్ చేసారు. కూల్చివేసిన చెక్‌డ్యాంలకు కేటాయించిన ప్రజాధనం 23కోట్ల రూపాయలను వారి నుండి రికవరీ చేయాలని హరీష్‌రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కన్న ఇసుక మాఫీయా ప్రయోజనాలకు పెద్దపీట వేస్తుందని ఆయన ఆరోపించారు. విలాసాగర్ చెక్‌డ్యాంతో పాటు నిర్మల్, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలో ఇసుక మాఫీయాలు కూల్చివేసిన చెక్‌డ్యాంలను తక్షణమే కాపర్‌డ్యాం.. రబ్బర్ డ్యాంలతో మరమ్మత్తులు చేసి నీరు వృదా పోకుండా ఆపి, వేసవి కల్ల పనులు పూర్తి చేయాలని హరీష్‌రావు డిమాండ్ చేసారు. రైతుల నోట మట్టి కొట్టిన ఇసుక మాఫీయా ఉగ్రవాదుల కన్న దారుణమైందని ఆయన అన్నారు. రేపు కొద్ది రోజుల్లో జరుగనున్న అసెంబ్లీ సమావేశాలలో చెక్‌డ్యాంల కూల్చివేతలపై రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని హరీష్‌రావు రైతులకు హామీ ఇచ్చారు. సోమవారం కూలిపోయిన చెక్‌డ్యాం ప్రదేశాన్ని పరిశీలించడానికి జిల్లా కలెక్టర్, జిల్లా పోలీస్ కమీషనర్ ఈ ప్రాంతానికి వస్తున్న తరుణంలో అక్రమంగా ఇసుక తరలించే ట్రాక్టర్లు వారికి దర్శనమిచ్చాయయని రైతులు చెబుతున్నారు. అంటే... పట్టపగలు ఎంత దోపిడి జరుగుతుందో.. ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ చెక్‌డ్యాం పేల్చివేతపై విజిలెన్స్ విచారణ జరిగిందని, అంత బాగుందని నివేదిక ఇవ్వడం హస్యాస్పదం అని హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ వర్షకాలం సీజన్‌లో గత మూడు నెలలో వరద ఉదృతిని కట్టుకున్న విలాసాగర్ చెక్‌డ్యాం రాత్రి సమయంలో డ్యాం కూలిపోవడంతో రైతుల్లో ఈ పరిసర ప్రాంతాల గ్రామాల ప్రజల్లో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. బాధ్యులైన వారిపై తక్షణమే చర్యలు తీసుకోకపోతే రేపు రానున్న బిఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారులు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కోవల్సి ఉంటుందని హరీష్‌రావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిఆర్ఎస్ నేతల పింగిలి ప్రదీప్‌రెడ్డి, కరీంనగర్ జిల్లా కెడిసిసి వైస్ చైర్మన్ పింగిలి రమేష్, కన్నూరి సత్యనారయణరావు, పోల్నేని సత్యనారయణరావు, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, పోడేటి రామస్వామి, పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, గందె శ్రీనివాస్, ఇరుముల్ల సురేందర్‌రెడ్డి, కట్కూరి మల్లారెడ్డి, ఆకినపల్లి శిరిష, పావని, ముసిపట్ల తిరుపతిరెడ్డి, సరిగొమ్ముల వెంకటేష్, గాజుల భాస్కర్‌తో పాటు వందలాది మంది బిఆర్ఎస్ శ్రేణులు, రైతులు పాల్గొన్నారు.

# ఇసుక క్వారీని అడ్డుకున్న రైతులు

**◆ఇష్టారీతినా ఇసుక తవ్వకాలు**

**◆క్వారీ వద్ద రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ కరువు**

**◆కనగర్తిలో రెండు గంటలపాటు ఉద్రిక్తత**

కోనరావుపేటరూరల్,ప్రభాత వార్త:



మండలంలోని కనగర్తి గ్రామంలోని మూలవాగులో ప్రభుత్వ అనుమతితో నిర్వహిస్తున్న ఇసుక క్వారీని గ్రామస్తులు, రైతులు అడ్డుకున్నారు. మంగళవారం మూలవాగులో నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారీతిన ఇసుకను రవాణా చేస్తున్నారని రైతులు మండిపడ్డారు. ఇతర గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో ట్రాక్టర్లు ఇసుకను తరలించేందుకు వాగులోకి దిగి, మంచినీటి బావి వద్ద ఇసుకను తవ్వి లోడు చేశారు. అప్పటికి రెవెన్యూ అధికారులు క్వారీ వద్దకు రాకముందే ట్రాక్టర్ లల్లో ఇసుకను నింపారు. విషయం తెలుసుకున్న రైతు లు, స్థానికులు క్వారీ వద్ద కు చేరుకొని ఇసుక ట్రాక్టర్ల ను అడ్డుకున్నారు. అడ్డుకున్న విషయం తెలుసుకున్న రెవెన్యూ సిబ్బంది ఘటన స్టాలానికి చేరుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వాగులో ఉన్న మంచి నీటి బావికి వంద మీటర్లలో ఇసుకను తోడాల్సి ఉండంగా అధికారుల అండతోనే ఇష్టరాజ్యాంగ తీస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక బావి దగ్గర తీయడంతో భూగర్భ జలాలు ఆడుగంటి, తాగునీటి ఏద్దడీ ఏర్పడే ప్రమాదం ఉందని, పంట పొలాలకు సాగు నీరంద కుండా ఉండే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక రెవెన్యూ అధికారి పై బావికి కేవలం పది మీటర్ల దూరంలో పర్మిషన్ ఎలా ఇస్తావని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వాగ్వదానికి దిగారు. తీసిన ఇసుకను ఇక్కడే పోసి ట్రాక్టర్ లు వెళ్లిపోవాలని పట్టు పట్టడంతో కొద్ది సేవు ఉద్రిక్తత నెలకొంది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని రైతులనుసముదాయించారు. నిబంధనల ప్రకారంతో పాటు ర్యాస్ డ్రైవింగ్ చేయకుండా, ట్రాక్టర్ లు వెళ్లే సమయంలో దుమ్ము లేవకుండా చర్యలు తీసుకుంటేనే ఇసుక పర్మిషన్ ఇవ్వాలని రైతులు, స్థానికులు డిమాండ్ చేశారు.

# రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటించాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని, అవగాహనతోనే ప్రమాదాలకు అడ్డుకట్ట వేయొచ్చని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ సిపి గౌష్ ఆలం, నేషనల్ హైవే అథారిటీ అధికారులు, ఆర్ అండ్ బి, రవాణా శాఖ, ఆర్టీసీ పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. ఇందులో ప్రధానంగా రోడ్డు ప్రమాదాల నివారణ.. భద్రత చర్యలు అనే అంశంపై పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహించారు. పవర్ ప్రజెంటేషన్ ద్వారా రోడ్డు ప్రమాదాలు అధికంగా అవుతున్న ప్రాంతాలపై అవగాహన కల్పించారు. ప్రమాదాలను పూర్తిస్థాయిలో నియంత్రించేందుకు చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్, సిపి చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారించేందుకు పోలీస్, మున్సిపల్, నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, ఆర్ టి సి అధికారులంతా సమిష్టిగా కృషి చేయాలన్నారు. ప్రజలు కూడా సహకరించాలన్నారు. వాహనదారులు ప్రజలు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డిఫెన్సివ్ డ్రైవింగ్ తారకమంత్రమని, పరిసరాలను గమనిస్తూ డ్రైవింగ్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చన్నారు. రోడ్డు ప్రమాదాలు అత్యధికంగా జరుగుతున్న ప్రాంతాల్లో వాటి నియంత్రణకు భద్రత చర్యలు చేపడతామన్నారు. అనంతరం కరీంనగర్ సిపి గౌష్ ఆలం మాట్లాడుతూ జిల్లాలో ఆయా రహదారులపై రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నియంత్రించేందుకు పోలీస్ శాఖ తరఫున బహుముఖ వ్యూహం అమలు చేస్తున్నామని తెలిపారు. ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కరీంనగర్ టు హైదరాబాద్, వరంగల్ రూటు జగిత్యాల, సిరిసిల్ల చొప్పదండి రూట్ లో రహదారులపై ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించామని తెలిపారు. ఆయా రహదారుల్లో బ్లాక్ స్పాట్లను గుర్తించామని రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పోలీస్ శాఖ నుంచి పకడ్బందీగా వ్యవహరిస్తున్నామని, కొంతవరకు రోడ్డు ప్రమాదాలు నివారణకు కృషి చేశామని చెప్పారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

స్థానిక ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని నోడల్ ఆఫీసర్ లు ,ఆర్డీవోలు మరియు ఎంపిడివో లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్. ఇందులో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాజ గౌడ్ పాల్గొన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేసిందని, షెడ్యూల్ ప్రకారం జిల్లాలో మూడు విడతలుగా ఎన్నికలు జరుగుతాయని అందుకు సంబందించిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు తెలిపారు. జిల్లాలో మొదటి విడత స్థానిక ఎన్నికలు 7 మండలాల్లో మేడి పెల్లి, భీమారం, కథలాపూర్, కోరుట్ల, మెట్ పెల్లి, మల్లాపూర్ మరియు ఇబ్రహీంపట్నం లలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో రెండవ విడత స్థానిక ఎన్నికలు 7 మండలాల్లో రాయికల్, బీర్ పూర్, జగిత్యాల, జగిత్యాల రూరల్, సారంగాపూర్ ,మల్యాల, మరియు కొడిమ్యాలలో నిర్వహించడం జరుగుతుం దని తెలిపారు. జిల్లాలో మూడవ విడత స్థానిక ఎన్నికలు 6 మండలాల్లో ధర్మపురి, బుగ్గారం , గొల్లపల్లి , వెల్గటూర్, ఎండపెల్లి మరియు పెగడపెల్లి లలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి మాడల్ కోడ్ అఫ్ కండక్ట్ వెంటనే అమలులోకి వస్తుందని, ఎన్నికల నియమావళి ని సక్రమంగా అమలు చేయాలని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సామగ్రి, బ్యాలెట్ పత్రాలు, పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలు ఫ్లెక్సీ లు, మరియు స్టేషనరీ సంబంధించినవి బుధవారం మరొకసారి సరి చూసుకోవాలని, పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని తెలిపారు. నామినేషన్ కేంద్రల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. బుధవారం స్టేజ్ 1 రిటర్నింగ్ అధికారులకు మరొకమారు శిక్షణ ఇవ్వాలని , రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆర్డీవోలు మొదటి విడతలో నిర్వహించే 7 మండలాల్లో పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలను, ఎన్నికలకు సంబందించిన సామగ్రి నిర్వహణను బుధవారం పరిశీలించాలని తెలిపారు. ఎన్నికలకు సంబందించిన రిపోర్ట్ లు వెంటవెంటనే పంపిం చాలని ఎంపిడివోలను ఆదేశించారు. జగిత్యాల జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆర్డీవోలను మరియు ఎంపీడీవోలను కోరారు. జగిత్యాల జిల్లాలో ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణం లో నిర్వహించేందుకు ప్రజలు, రాజకీ య పార్టీలు, ప్రజాప్రతినిధులు మరియు పాత్రికేయులు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో నోడల్ ఆఫీసర్ లు, ఆర్డీవోలు , ఎంపిడివోలు పాల్గొన్నారు.

## అధికారులను సస్పెండ్ చేయాలి

'ఖని'లో అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం

గోదావరిఖని , ప్రభాతవార్త:



పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పట్ల ప్రొటోకాల్ పాటించని అధికారులను సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ సీనియర్ లీడర్ కామ విజయ్ డిమాండ్ చేశారు. మంగళవారం విజయ్ ఆధ్వర్యంలో గోదావరిఖని మున్సిపల్ తీన్ రస్తా వద్ద గల అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగంలో చట్టాలకు అనుగుణంగా అధికారులు వ్యవహరించాలని, ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధికి కనీసం ప్రొటోకాల్ పాటించకపోవడం పెద్ద నేరమని ఆయన అన్నారు. ఎంపీ వంశీకృష్ణ విషయంలో పదేపదే ప్రొటోకాల్ ఎందుకు తప్పుతున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇకమీదట ఎంపీ వంశీకృష్ణను చిన్నచూపు చేస్తూ సహించేది లేదని ఆయన హెచ్చరించారు. కాక వెంకట స్వామి కుటుంబం పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని ప్రజలకు ఎనలేని సేవలు అందించారని, అలాంటి కుటుంబం పట్ల వివక్ష తగదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లీడర్లు తిప్పారపు మధు, జావెద్, ముచ్చకుర్తి మహేష్, శ్రావణ్, శేఖర్, శ్రీకాంత్, సర్దార్, అల్తాఫ్, వినోద్, రవి, రాజ్మహ్మద్, దినేష్, శ్రీనివాస్, విజయ్, రాజు, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌డి హోల్డర్ అభినందించిన మాజీ ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లిలోని సుభాష్ నగర్‌కు చెందిన పిహెచ్‌డి హోల్డర్ డాక్టర్ గండు స్రవంతి మాజీ ఎమ్మెల్యే, ట్రినిటి విద్యా సంస్థల వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి అభినందించారు. గండు స్రవంతి ట్రినిటి కాలేజీ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్‌లో 2006!!2010 వరకు బి ఫార్మసీ, 2010!!2012 వరకు ఎం.ఫార్మసీ పూర్తి చేశారని, హిమాయత్ నగర్‌లోని చైతన్య డీమెడ్ టూ బీ యూనివర్సిటీలో పిహెచ్‌డి పూర్తి చేయడం ట్రినిటి ఎడ్యూకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గండు స్రవంతి తల్లిదండ్రులు గండు రంగన్న విజయ ఉన్నారు.

## నిరాశ్రయులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలి

: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.

మిర్యాలగూడ, నవంబర్ 25. ప్రభాతవార్త:.

నిరాశ్రయుల భవనంలో నిరాశ్రయులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని ప్రభుత్వ సేవలు వారందరికీ అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రకాష్ నగర్ లో గల నిరాశ్రయుల విశ్రాంతిభవనాన్ని ఆమె మంగళవారం వేకువ జామున నే ఆకస్మికంగా తనిఖీ చేసి వారితో ముఖాముఖి మాట్లాడి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని గుర్రప్ప గూడానికి చెందిన సైదిరెడ్డి అనే వ్యక్తి యోగక్షేమాలు సమస్యలను అడిగి తెలుసుకోవడంతో ఆశ్రమంలో అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. నిరాశ్రయుల భవనాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వారి విశ్రాంతి గదిలో శు చితమైన భోజనము ఆరోగ్య పరీక్షలు సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఆమె వెంట స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ నారాయణన్ అమిత్ మాలేపాటి, తహశీల్దార్ శ్రీరాముల సురేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఆర్ ఐ కృష్ణయ్య అధికారులు, సిబ్బంది తదితరులున్నారు.

## రామగుండంలో బుల్డోజర్ పాలన

మైసమ్మ గుళ్ల కూల్చివేతపై కఠిన చర్యలు తీసుకోవాలి

. కోరుకంటి చందర్

గోదావరిఖని ,ప్రభాతవార్త:





రామగుండం లో ఇటీవల జరుగుతున్న ఘటనలు ప్రజల్లో ఆందోళన సృష్టిస్తున్నాయని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తీవ్రంగా అభిప్రాయపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ "నియంతలా వ్యవహరిస్తున్నారని", "చిరు వ్యాపారుల జీవనాలను రోడ్డుపై పడేసే విధంగా బుల్డోజర్ పాలన సాగుతోందని" ఆయన ఆరోపించారు.

### చిరు వ్యాపారుల కూల్చివేతలపై ఆందోళన

గత రెండు సంవత్సరాలుగా పారిశ్రామిక ప్రాంతంలో చిరు వ్యాపారులపై కూల్చివేతల పర్వం కొనసాగుతోందని చందర్ తెలిపారు. పూర్వ వైభవం పేరిట చిన్న దుకాణాలను కూల్చివేయడం వలన కుటుంబాలు నిరాదరణకు గురయ్యాయని ఆయన విమర్శించారు.సింగరేణి ఆధ్వర్యంలో నిర్మాణం జరుగుతున్న నూతన వ్యాపార సముదాయంలో, కూల్చివేతలకు గురైన చిరు వ్యాపారులకు ఉచితంగా దుకాణాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.

### 46 మైసమ్మ గుళ్ల కూల్చివే తఎవరు బాధ్యులు?

"పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న 46 మైసమ్మ గుళ్లు ఎవరి ఆదేశాలతో కూల్చివేయబడ్డాయి? దీనిపై స్పష్టమైన వివరణ ఇవ్వాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యేపైనే ఉంది" అని చందర్ అన్నారు.దేవాలయాలను కూల్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం సహించబోమని హెచ్చరించారు.

### ఛలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం

అరెస్టులకు దారితీసిన ర్యాలీ..కళ్యాణ్‌నగర్ చౌరస్తా నుంచి బీఆర్ఎస్ శ్రేణులతో భారీ ర్యాలీగా బయలుదేరిన బృందాన్ని పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చందర్ సహా పలువురు నేతలను అరెస్టు చేసి జైపూర్ పోలీస్ స్టేషన్‌కి తరలించారు."ప్రజాస్వామ్యంలో ప్రశాంతంగా చేపట్టిన కార్యక్రమంపై పోలీసులు ఇలా ప్రవర్తించడం దౌర్జన్యం" అని చందర్ తీవ్రంగా స్పందించారు.

### బుల్డోజర్ పాలనకు త్వరలో ముగింపు

"ప్రస్తుతం రామగుండంలో పోలీసు పాలన నడుస్తోందని, ప్రజల సమస్యలు ఎవరూ పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. మైసమ్మ గుళ్ల కూల్చివేత కేసులపై చర్యలు తీసుకునే వరకు, చిరు వ్యాపారులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో...బోడ్డు రవీందర్, బాదె అంజలి, చెలకలపల్లి శ్రీనివాస్, మేడి సదానందం, నారాయణదాసు, మారుతి, నూతి తిరుపతి, మేతుకు దేవరాజ్, జక్కుల తిరుపతి, దొమ్మేటి వాసు, బుర్రి వెంకటేష్, సట్టు శ్రీనివాస్, నీరటి శ్రీనివాస్, ఇరుగురాళ్ల శ్రావన్, జిట్టవేన ప్రశాంత్ కుమార్, కిరణ్ జీ, చింటూ, ఆవునూరి వెంకటేష్, ముద్దసాని సంధ్యా, రెడ్డి లక్షి ్ర, రాజేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ కుక్ పోస్టు భర్తీకై దరఖాస్తుల ఆహ్వానం

సుల్తానాబాద్,ప్రభాతవార్త

మండలంలోని గర్ల్స్ హాస్టల్ టి జి ఎం ఎస్ గర్రెపల్లి నందు అసిస్టెంట్ కుక్ గా పనిచేయుటకు ఆసక్తిగల మహిళ అభ్యర్థులనుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నవనీ ఎంఈఓ రాజయ్య పేర్కొన్నారు. ఎస్సీ కేటగిరి కి చెంది ఏడవ తరగతి ఉత్తీర్ణత సాధించి 25 నుండి 55 సంవత్సరాల వయసు గల మహిళ అభ్యర్థులకు నేటి నుండి ఈ నెల 30 వరకు భూపతిపూర్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో స్పెషలాఫీసర్ నకు దరఖాస్తులు సమర్పించవలసినదిగా ఎంఈఓ తెలిపారు.

## మోగిన నగరా.

సర్పంచ్ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

గ్రామంలో మొదలైన ఎన్నికల సందడి

జిల్లాలో మూడు విడుతలుగా ఎన్నికలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఎప్పుడు ఎప్పుడు అంటూ సర్పంచు ఎన్నికలలో పోటీ చేయడానికి సిద్ధపడిన ఆశావాహులు ప్రభుత్వం సర్పంచులు ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల కావడంతో ఆశావాహులు ఉత్సాహం వ్యక్తం చేస్తున్నారు.కాగా జగిత్యాల జిల్లాలో 20 మండలాలు ఉండగా 385 గ్రామపంచాయతీలు ఉన్నాయి, 3,536 వార్డులు ఉన్నాయి, అలాగే 3,536 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు నిర్వహించనున్నారుసర్పంచి ఎన్నికలపైరాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేయగా జగిత్యాల జిల్లాలో షెడ్యూల్ ప్రకారం మూడు విడతలుగా ఎన్నికలు జరగనున్నాయిజిల్లాలో మొదటి విడత స్థానిక ఎన్నికలు 7 మండలాల్లో మేడి పెల్లి, 12 గ్రామపంచాయతీలు భీమారం, 13 గ్రామ పంచాయతీలు, కథలాపూర్, 19 గ్రామ పంచాయతీలకు, కోరుట్ల, 15 గ్రామ పంచాయతీలకు, మెట్ పెల్లి, 23 గ్రామపంచాయతీలకు,మల్లాపూర్ 23 గ్రామ పంచాయతీలకు, ఇబ్రహీంపట్నం 17 గ్రామ పంచాయతీలలో ఎన్నికలు జరగనున్నాయిఅలాగే రెండవ విడత స్థానిక ఎన్నికలు 7 మండలాల్లో రాయికల్, 23 గ్రామపంచాయతీలు,బీర్ పూర్, 17 గ్రామ పంచాయతీలకు, జగిత్యాల, ఐదు గ్రామపంచాయతీలకు జగిత్యాల రూరల్, 29 గ్రామపంచాయతీలకు, సారంగాపూర్ , 18 గ్రామ పంచాయతీలకు,మల్యాల 19 గ్రామ పంచాయతీ లకు,, కొడిమ్యాలలో 24 గ్రామపంచాయతీలలో ఎన్నికల నిర్వహించనున్నారుఅలాగే మూడవ విడత స్థానిక ఎన్నికలు 6 మండలాల్లో ధర్మపురి మండలంలోని 25 గ్రామపంచాయతీలకు, బుగ్గారం 10 గ్రామ పంచాయతీలకు,, గొల్లపల్లి , 27 గ్రామ పంచాయతీలకు, వెల్గటూర్, 19 గ్రామ పంచాయతీలకు, ఎండపెల్లి 15 గ్రామ పంచాయతీలకు, పెగడపెల్లి మండలంలోని 23 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. కాగా ఈ సర్పంచ్ ఎన్నికలలో మొదటి విడత నామినేషన్లు ఈనెల 27 నుండి ప్రారంభం కాగా రెండో విడత నామినేషన్లు నవంబర్ 30 నుండి ప్రారంభం కానున్నాయి అలాగే మూడో విడత నామినేషన్లు డిసెంబర్ 3 నుండి ప్రారంభం కానున్నాయి. ఎన్నికలు మొదటి విడత ఎన్నికల డిసెంబర్ 11వ తేదీ నిర్వహించగా రెండో విడత ఎన్నికలు డిసెంబర్ 14వ తేదీన నిర్వహించనున్నారు అలాగే మూడో విడత సంబంధించి ఎన్నికలు డిసెంబర్ 17వ తేదీన నిర్వహించనున్నారుకాగా ప్రభుత్వం ఎన్నికల షెడ్యూలు విడుదల చేయగానే గ్రామాలలో ఎన్నో సంవత్సరాల నుండి పదవికాయి పోటీ చేయాలనుకున్న ఆశావాహులు ఉత్సాహం వ్యక్తం చేస్తూ పోటీకి సిద్ధపడుతున్నారు. సర్పంచి పదవికాయి పోటీ చేస్తున్న ఆశావాహులు ఎవరెవరు పోటీలో ఉంటారని సమాచారం సేకరిస్తూ ఆ సవాహాలు ఎవరు ప్రయత్నంలో వారు వ్యూహాలు పన్నుతున్నారు. ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయగానే ఆశవాహులు మిత్రులు బంధువులు వారి వారి సామాజిక వర్గానికి చెందిన పెద్దలతో సమాలోచనలు చేస్తూ సర్పంచి పదవికి పోటీ చేస్తున్నామని ప్రచారాలు మొదలుపెట్టి నారు.

## ఐదు లక్షల ప్రొసీడింగ్ పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ టి ఆర్ నగర్ కి చెందిన హసీనా బేగం,ఆఫ్రీనా,సమీనా ఆగస్టు లో మహారాష్ట్ర లో శుభ కార్యక్రమానికి వెళ్ళి ముకరంబాద్ వద్ద భారీ వరదల్లో చిక్కుకుని మరణించగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 5 లక్షల చొప్పున నష్ట పరిహారం మంజూరు చేయగా జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఒక్కొక్కరికి 5 లక్షల చొప్పున ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దామోదర్ రావు,టి ఆర్ నగర్ మాజీ కౌన్సిలర్ చాంద్ పాషా, మహేశ్వర్ రావు,కుసరి అనిల్,రాజ్ కుమార్,గంగారెడ్డి,కూతురు శేఖర్,మహేష్,అర్ ఐ భూమయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లలో, ఎస్సీలకు మొండి చేయి

..మాడుగులపల్లి, నవంబర్ 25ప్రభాతవార్త

గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబందించిన, వార్డు రిజర్వేషన్ ల ప్రక్రియలో,మండలంలోని 5 గ్రామ పంచాయితీ లలో ఎస్సి జనాభా, ఓటర్లు ఉన్నప్పటికీ ఎస్సి లకు రిజర్వేషన్ లలో వార్డులను కేటాయించక పోవడం శోచనియమని, ఆ సామజిక వర్గానికి చెందినవారు నిరాశలో ఉన్నట్లు తెలిపారు.గ్రామ పంచాయతీ లు,, వార్డులు, సామజిక వర్గాల వారిగా